TIMES OF VARTHA (27-06-2025)m_times of varha main (13-2).qxd 6/27/2025 6:22 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ శుక్రవారం, 27 - జూన్ - 2025 సంపుటి : 16 సంచిక : 336 పేజీలు 08 వెల : 6/-




# బోనాల వేడుక షురూ

- ప్రారంభమైన ఆషాఢమాసం..తెలంగాణ సంస్కృతి, ఐక్యతకు ప్రతీక
- అమ్మవారి ఆశీస్సులతో.. రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుండాలి
- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, గోల్కొండలో తొలి బోనం సమర్పించిన స్పీకర్, మంత్రులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, ఐక్యతకు ప్రతీక.. అమ్మవారి ఆశీర్వాదాలు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలి.. రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకెళ్లాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.." అని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ఆషాఢమాసం బోనాల ప్రారంభం నేపథ్యంలో గురువారం గోల్కొండలోని శ్రీజగదాంబ మహంకాళి అమ్మవారికి తొలి బోనం సమర్పించారు. స్పీకర్, మంత్రులు బోనం ఎత్తుకొని పట్టువస్త్రాలతో అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతర ం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో కలిసి స్పీకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. గోల్కొండ జగదాంబ అమ్మవారి అనుగ్రహం మనపై ఉండాలనీ, కొన్నేండ్ల నుంచి జంట నగరాల్లో వైభవంగా బోనాల సంప్రదాయం కొనసాగుతోందని అన్నారు.



మిగతా 8లో..

# మత్తు జోలికెళ్తే..
# వెన్నులో వణుకు పుట్టాలి

- ఆనవాళ్లు దొరికితే విద్యాసంస్థలపైనా కేసులు
- యువతరం జీవితాలను నాశనం చేసుకోవద్దు
- గంజాయిని అరికట్టేందుకు ఈగల్ సంస్థ ఏర్పాటు
- మాదక ద్రవ్యాల నియంత్రణ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఉద్యమాల గడ్డను డ్రగ్స్‌కు అడ్డాగా మారిస్తే సహించేది లేదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. మత్తు జోలికి వెళ్తే, వెన్నులో వణుకు పుట్టేలా వ్యవహరిస్తామని తేల్చి చెప్పారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళా వేదికలో గురువారం ఏర్పాటు చేసిన సదస్సులో సీఎం ప్రసంగించారు. "కొమరం భీం జల్, జంగిల్, జమీన్ కోసం పోరాడారు. ఆ తర్వాత చాకలి ఐలమ్మ తదితరులు భూమి కోసం భుక్తి కోసం ఉద్యమించారు. వారి పోరాట స్ఫూర్తితో స్వరాష్ట్రం సాధించే వరకు విశ్రమించలేదు. అలాంటి నేలపై డ్రగ్స్ ప్రభావం పడింది" అని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాసంస్థలు విద్యార్థుల రోజువారి ప్రవర్తనపై నిఘా పెట్టాలని సూచించారు. "చదువు కోసం టీచర్లను నియమించిన విధంగా సైకాలజీ టీచర్లనూ పెట్టుకోవాలి. విద్యార్థులను గమనించి దారిలో పెట్టాలి. యాజమాన్యం, టీచర్లకు కూడా సామాజిక బాధ్యత ఉంది. విద్యాసంస్థల్లో ఓరియంటేషన్ క్లాస్‌లు ఏర్పాటు చేయాలి. విద్యాసంస్థల ఆవరణలో డ్రగ్స్ వాడుతూ దొరికితే ఆ యాజమాన్యాలపై కూడా కేసులు పెడతాం" అని హెచ్చరించారు. యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైతే దేశ మనుగడకే ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. "ఒక దేశాన్ని దెబ్బతీయడానికి శత్రుదేశాలు ఏ మార్గాన్ని ఎంచుకుంటాయో చెప్పలేం.కానీ మాదక ద్రవ్యాలు తరలించే వారు తెలంగాణ సరిహద్దుల్లో అడుగు పెట్టాలంటే ఒకటికి వంద సార్లు ఆలోచించేలా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఇప్పటికే ఆదేశాలిచ్చాం" అని చెప్పారు. "యుద్ధం, సైనికులు అంటే.. ఒకప్పుడు పంజాబ్ గుర్తుకొచ్చేది. అలాంటి రాష్ట్రం ప్రస్తుతం మత్తు పదార్థాల వలలో చిక్కుకుంది. ఆ పరిస్థితి మన రాష్ట్రానికి రాకూడదు. డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి. ఐటీ, ఫార్మా హబ్‌గా ఉండాలే తప్ప గంజాయి హబ్‌గా మారకూడదు. యువతను సరైన మార్గంలో పెట్టాలి" అని

మిగతా 8లో..

## రేవంత్ తర్వాత నేనే సీఎం

### టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జగ్గారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



ఈ మూడేండ్లు ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డే ఉంటారని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జగ్గారెడ్డి అన్నారు. వచ్చే ఐదేండ్లు మళ్లీ ఆయన ముఖ్యమంత్రి కావడానికి ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. తొమ్మిదేండ్ల తర్వాత సీఎం కావడానికి తాను ప్రయత్నం చేస్తానన్నారు. ఆ క్రమంలో తన అప్లికేషన్ ప్రజల దగ్గర పెడతానని చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. ఆమె బీఆర్ఎస్‌లో ఉంటే ఏంటి? బయటకు వస్తే ఏంటని ప్రశ్నించారు. ఆమె మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. తండ్రి వారసత్వం కొడుకుకే ఉంటుందనీ, ఒకవేళ కొడుకు లేకపోతే కూతురికి వచ్చే అవకాశం ఉంటుందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## ఇజ్రాయెల్‌పై విజయం సాధించాం

### ఇరాన్ సుప్రీం లీడర్





టెహ్రాన్: ఇజ్రాయెల్‌పై ఇరాన్ విజయం సాధించిందని ఆ దేశ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ ప్రకటించాడు. 12 రోజులుగా ఇరు దేశాల మధ్య భీకర వైమానికి దాడులు జరిగిన సంగతి తెలిసిందే. తర్వాత ఇజ్రాయెల్-ఇరాన్ ఇరుదేశాలు యుద్ధాన్ని విరమించుకున్నాయి. ఈ యుద్ధంపై అలీ ఖమేనీ గురువారం సోషల్ మీడియాలో స్పందిస్తూ..ఇరాన్ ఇజ్రాయెల్‌పై విజయం సాధించిందని అన్నారు. "ఇరాన్ అమెరికా పాలనపై సాధించిన విజయానికి నా అభినందనలు. జియోనిస్ట్ పాలన పూర్తిగా నాశనం అవుతుందని భావించి అమెరికా నేరుగా యుద్ధంలోకి దిగింది. జియోనిస్ట్ పాలనను కాపాడే ప్రయత్నంలో అది యుద్ధంలోకి దిగింది కానీ, ఏమీ సాధించలేదు" అని ఖమేనీ పేర్కొన్నారు. కాగా, తొలుత ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో ఇజ్రాయోల్, ఇరాన్ పై వైమానిక దాడులు చేసింది. దీంతో ప్రతీకార చర్యగా ఇరాన్, ఇజ్రాయోల్ పై పెద్ద ఎత్తున క్షిపణులతో దాడులకు దిగింది. ఈ క్రమంలో ఇజ్రాయోల్, ఇరాన్ క్షిపణులను అడ్డుకుంటూనే.. ఆ దేశ రాజధాని టెహ్రాన్, వైమానిక స్థావరాలే లక్ష్యంగా బాంబులతో విరుచుకుపడింది. దీంతో ఇరాన్ లో పెద్ద ఎత్తున భవనాలు, సైనిక స్థావరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఇరాన్ కూడా ఇజ్రాయోల్ రాజధాని దాడి చేసింది. ఈక్రమంలో ఇరు దేశాల మధ్య వైమానిక దాడులు తీవ్రతరం అయ్యాయి. ఈ దాడులల్లో ఇరాన్ లో దాదాపు 600 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా.. ఇజ్రాయోల్ లో పదుల సంఖ్యలో పౌరులు మరణించారు.

# ఉద్యోగులు, పెన్షనర్లకు తీపికబురు

- రూ.180.38కోట్ల మెడికల్ రీయంబర్స్‌మెంట్ బిల్లులకు ఆమోదం
- 26,519మందికి ప్రయోజనం
- గతప్రభుత్వంలోని పెండింగ్ బిల్లులను సైతం క్లియర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం తీ పి కబురు అందించింది. ప్రభుత్వ ఉద్యోగు లు, పెన్షనర్లకు సంబంధించిన మెడికల్ రియంబర్స్‌మెంట్ పెండింగ్ బిల్లుల మొ త్తం 180.38 కోట్ల నిధులను డిప్యూటీ సీ ఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఒకేసారి విడుదల చేశారు. తొమ్మిది రో జుల వ్యవధిలోనే తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసి రికార్డు సృష్టించిన ప్రజా ప్రభుత్వం, విపక్షాల అంచనాలను తలకిందులు చేస్తూ మరుసటి రోజే ఉద్యోగుల మెడికల్ రియంబర్స్‌మెంట్ బిల్లులు 180.38 కోట్లు క్లియర్ చేయడం గమనా ర్హం. ఈనెల 13న ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు డిఏ లు పెం చుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తాజాగా మెడికల్ రీయంబర్స్‌మెం ట్ బిల్లులను క్లియర్ చేసింది. మరోవైపు ఉద్యోగులకు సంబంధించిన పలు సమస్యలను మంత్రుల సబ్ కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క 15 రోజుల వ్యవధిలోనే పరిష్కరించడం విశేషం. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఒకవైపు, లెక్కకు మించిన సంక్షేమ పథకాలు మరోవైపు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల మెడికల్ రీయంబర్స్‌మెంట్ బిల్లులకు ప్రాధాన్యత ఇస్తూ డిప్యూటీ సీఎం వాటిని క్లియర్ చేశారు. గత ప్రభుత్వ కాలం లో 2023 మార్చి 4 నుంచి -2025 జూన్ 20 వరకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఒకేసారి క్లియర్ చేసింది.

మిగతా 8లో..

# అంతరిక్ష మజిలీకి శుభాంశు

- ఐఎస్ఎస్‌కు చేరిన తొలి భారతీయుడిగా రికార్డు
- శుభాంశు బృందానికి ఛీర్స్‌తో స్వాగతం
- విజయవంతంగా డ్రాగన్ వ్యోమ నౌక డాకింగ్
- ఐఎస్ఎస్‌లో అడుగుపెట్టిన నలుగురు వ్యోమగాములు
- 14రోజుల పాటు కీలక ప్రయోగాలు చేయనున్న శుభాంశు నాసా, ఇస్రో సంయుక్తంగా నిర్వహణ



న్యూఢిల్లీ : భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లా మరో ముగ్గురు సహచరులతో కలిసి గురువారం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లోపలికి ప్రవేశించారు. ఈ వ్యోమగాములతో కూడిన అక్సియోమా 4 మిషన్ సంబంధిత వ్యోమనౌక అంతరిక్షంలోని పరిశోధనా కేంద్రంతో అనుసంధానం అయింది. దీనిని డాకింగ్ ప్రక్రియగా పిలుస్తారు. ఈ డాకింగ్ విజయవంతం కావడంతో అంతరిక్ష పరిశోధనలకు వెళ్లిన తొట్టతొలి భారతీయుడి ఘనత శుక్లా దక్కించుకున్నారు. ఇప్పుడు ఐఎస్ఎస్‌లో కి చేరుకున్న బృందం అక్కడ 14 రోజుల పాటు ఉంటుంది. పలు పరిశోధనలు నిర్వహిస్తుంది. ఇప్పటికే ఐఎస్ఎస్‌లో ఉన్న సిబ్బంది నుంచి ఇప్పు డు డాకింగ్ ద్వారా వచ్చిన బృందానికి సాదర స్వాగతం దక్కింది. లోపలి టీం ఇప్పుడు వచ్చిన వారిని కౌగిలించుకోవడం, ముద్దుపెట్టుకోవడం, డ్రింక్స్ అందించడం వంటి సంబరాలు సాగాయి. అమెరికాలోని కెన్నెడి అంతరిక్ష కేంద్రం నుంచి బుధవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో బయలుదేరిన వ్యోమనౌక డాకింగ్‌కు సంబంధించిన సాంకేతిక ప్రక్రియ భారతీయ కాలమానం ప్రకారం గురువారం సాయంత్రం 5.44 గంటలకు ముగిసింది. ఇది విజయవంతం అయింది. ముందుగా వ్యోమనౌక నుంచి మిషన్ కమాండర్ పెగ్గి విట్సన్ లోనికి ప్రవేశించారు. ఆమె శూన్య స్థితిలో స్టేషన్‌లోకి చేరారు. తరువాత ఇదే ప్రక్రియలో

మిగతా 8లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
28-06-2025


## విప్లవ వీరుడు దుర్గెంపూడి వెంకటకృష్ణకు ఘన నివాళి...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్

విప్లవ యోధుడు, ఆదర్శ కమ్యూనిస్టు, ప్రముఖ కార్మిక నాయకుడు, ప్రజా పంథా మార్గ నిర్దేశకుడు కామ్రేడ్ దుర్గెంపూడి వెంకటకృష్ణ (డివికే )మూడవ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం తాడ్బిలోలి గ్రామంలో స్మారక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఆయనకు విప్లవ జోహార్లు అర్పించారు. కామ్రేడ్ డి.వి.కె. కృష్ణ నిత్య చైతన్య స్ఫూర్తిగా నిలిచారని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా పాల్గొన్న రాష్ట్ర నాయకులు నాగన్న, పార్వతి రాజేశ్వర్ మాట్లాడుతూ..కామ్రేడ్ డి.వి.కె. కృష్ణ నిజాయితీ,నిరాడంబరత కలిగిన నాయకుడని ప్రశంసించారు. ఆయన గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అనేక పోరాటాలలో ముందుండి నడిపించారని గుర్తు చేసుకున్నారు. డి.వి.కె. కృష్ణ చేసిన సేవలను, త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ స్మారక కార్యక్రమంలో మండలాధ్యక్షులు ఒడ్డెన్న, మండల కార్యదర్శి షేక్ నసీర్, మండల నాయకులు మిద్దె పెద్దులు, గోపాల్, సిద్ధ పోశెట్టి, గంగాధర్, జబ్బార్, హమీద్, శివాజీ, మక్కన్నలతో పాటు పలువురు కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో 80 వసంతోత్సవాలను విజయవంతం చేయాలి

### ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు సుమన్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




టీఎన్జీవో సంఘం ఆవిర్భవించి 80 వసంతాలు గడిచిన శుభ సందర్భంగా త్వరలో ఎల్బీ స్టేడియంలో లక్ష మంది ఉద్యోగులతో ఏర్పాటు చేయబోయే టీఎన్జీవో 80 వసంతోత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిజామాబాద్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టి ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ పిలుపునిచ్చారు. ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హుస్సేనీ (ముజీబ్) అధ్యక్షతన హైదరాబాదులోని నాంపల్లి లో గల టిఎన్జీవో కేంద్ర కార్యాలయంలో టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశ ఆరంభంలో ముందుగా ఇటీవలే అనారోగ్య సమస్యల వలన ఆకస్మిక మరణం పొందిన టీఎన్జీవో కేంద్ర సంఘ రాష్ట్ర కోశాధికారి రామినేని శ్రీనివాస్ రావు ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిగా టీఎన్జీవో కేంద్ర కార్యవర్గ సమావేశంలో టీఎన్జీవో కేంద్ర సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 2 నిమిషాలు మౌనం పాటించి, స్మరించుకున్నారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి నిజామాబాద్ టీఎన్జీవో జిల్లా పక్షాన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ హాజరై సమావేశ ఎజెండా అంశాలపై మాట్లాడుతూ... జిల్లా ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూనే రాష్ట్ర అధికారులతో సమన్వపరచుకొని జిల్లా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్న టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులకు నిజాంబాద్ జిల్లా పక్షాన, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వ హయాం నుంచి నేటి వరకు పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రివర్గ సభ్యులతో ఎప్పటికప్పుడు సమన్వయపర్చుకొని, సమస్యలపై చర్చించి, ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర అంశాలపై చర్చించి పరిష్కరించుటకు అత్యంత కీలక పాత్ర వహిస్తున్న టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను అభి నందించారు. అదేవిధంగా టీఎన్జీవో సంఘం ఆవిర్భవించి 80 వసంతాలు గడిచిన శుభ సందర్భంగా త్వరలో ఎల్బీ స్టేడియంలో లక్ష మంది ఉద్యోగు లతో ఏర్పాటు చేయబోయే టీఎన్జీవో 80 వసంతోత్సవాల కార్యక్రమానికి సీఎం, మంత్రివర్గ సభ్యుల ముఖ్య అతిథ్యంలో టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, ముజీబ్ అధ్యక్షతన నిర్వహించబోయే టీఎన్జీవో 80 వసంతాల కార్యక్రమానికి ఉద్యోగులందరూ అధిక సంఖ్యలో హాజరై ఉద్యోగుల ఐక్యతను చాటాలన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులో రాష్ట్ర నాయకత్వం తీసుకోబోతున్న ఉద్యమ కార్య చరణకు జిల్లా పక్షాన సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా కార్యదర్శి నేతి కుంట శేఖర్, టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గైని గంగారాం, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లి రైల్వే అండర్‌పాస్‌లో నిలిచిపోయిన వర్షపు నీరు..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాదు జిల్లా ఎడపల్లి మండల కేంద్రం శివారులోని ఎరాజ్‌పల్లికి వెళ్లే దారిలో ఉన్న రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి బుధవారం కురిసిన భారీ వర్షాలకు నీటితో నిండిపోయింది. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే రైతులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట పొలాలకు వెళ్లే రైతులు, ఎరాజ్‌పల్లి గ్రామానికి వెళ్లే ప్రయాణికులు ఈ అండర్‌పాస్ బ్రిడ్జి గుండా వెళ్లక తప్పని పరిస్థితి. వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు, పాద చారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. నీటిలో కూరుకు పోయిన వాహనాలను నెట్టుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్యపై రైల్వే అధికారులు తక్షణమే స్పందించి, రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జిలోకి వరద నీరు చేరకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రైతులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అయిల్ ఫామ్ దిగుబడుల పై అవగాహన..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



పామాయిల్ సాగులో దిగుబడులపై రైతులకు జిల్లా ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో గురువారం శ్రీనివాస్ క్యాంపులో అవగాహన కల్పించారు. పామాయిల్ తోటలో వచ్చిన గెలలను కోసి గానుగ ఆడించే కర్మగారానికి రవాణా చేసే అంశంపై అవగాహన కల్పించారు. బోధన్ డివిజన్ లో 800 హెక్టార్ల వరకు రైతులు పామ్ ఆయిల్ పంట సాగు చేస్తున్నారు. ప్రస్తుతం సాగు చేసిన పంట కోతకు వచ్చింది. ఫామ్ అయిల్ చెట్ల నుంచి గెలలను కోసే విధానంపై అవగాహన కలిపించారు. పంట కోసే సమయంపై రైతుల సందేహాలకు తగిన వివరణ ఉద్యానవన శాఖ అధికారులు ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ శరత్ రెడ్డి మాట్లా డుతూ. ప్రత్యామ్నాయంగా రైతులు అయిల్ ఫామ్ సాగు చేయటం మంచి పరిణామం అన్నారు. రైతులను ప్రోత్సహించడం ద్వారా ఆయిల్ ఫామ్ తోటలు ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయ దానికి రైతులు ముందుకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధి కారులు వహిద్ జమ,నవీన్,రోహిత్, సంపత్ కుమార్,రైతులు నరసరాజు ,వెంకట్రాజు, రమణ, సతీష్,రాకేష్ వర్మ, తో పాటు చిత్రాల ప్రమోద్ కుమార్ చిన్నా,విష్ణువర్ధన్, తదితరులు ఉన్నారు.

## ఎడపల్లిలో మలేరియా, డెంగీ, ఫైలేరియా అవగాహన సదస్సు..

### ఇంటింటి సర్వేకు ఆదేశాలు..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఏఎన్ఎం, ఆశా కార్య కర్తలతో మలేరియా,డెంగీ, ఫైలేరియా వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి వినీత్ రెడ్డి మాట్లా డుతూ.. .గతంలో వైద్య సిబ్బంది చేపట్టిన నివారణ, నిర్మూలన, నియంత్రణ చర్యల వల్ల ఈ వ్యాధులు తగ్గు ముఖం పట్టాయని తెలిపారు. మలేరియా,డెంగీ వ్యాధులు తీవ్రమైతే కలిగే పరిణామాలపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ఎడపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వే చేపట్టాలని వినీత్ రెడ్డి ఆదేశించారు. గ్రామాలోని ప్రతి ఇంటిని సందర్శించి, డెంగీ, మలేరియా, జ్వరం లక్షణాలు ఉన్న వారి వివరాలను సేకరించి,వాటిని ప్రత్యేక ఫార్మాట్‌లో నమోదు చేసి ఉన్నతాధికారులకు పంపాలని సూచించారు. ఎక్కడైతే ఎక్కువ కేసులు నమోద వుతాయో,ఆ గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి డెంగీ, మలేరియా పరీక్షలు నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్‌కు బలి కావొద్దు : ఎస్సై వంశీ కృష్ణారెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



యువత మాదక ద్రవ్యాలకు అలవాటుపడి తమ విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని, దీనిని నిర్మూలించడానికి డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం ఎడపల్లి మండల కేంద్రంలో జడ్పీ హైస్కూల్ విద్యార్థులతో కలిసి పోలీస్ సిబ్బంది గ్రామంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వంశీ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ... యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ కు బానిసలైతే కుటుంబాలకు,సమాజానికి తీరని నష్టం వాటిల్లుతుందని హెచ్చరించారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో విద్యార్థులు, పోలీస్ సిబ్బంది “డ్రగ్స్ వద్దు, జీవితం ముద్దు”, “డ్రగ్స్ ను నిషేధిద్దాం, ఆరోగ్యకర సమాజాన్ని నిర్మిద్దాం” వంటి నినాదాలిచ్చారు. ఈసందర్భంగా ఎస్సై వంశీకృష్ణా రెడ్డిమాట్లాడుతూ... మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఎవరైనా డ్రగ్స్ విక్రయించినా, సేవించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాజంలో డ్రగ్స్ ను సమూలంగా నిర్మూలించడానికి పోలీసులు నిరంతరం కృషి చేస్తారని,ఇందుకోసం ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఇలియాస్, పోలీస్ సిబ్బందితో పాటు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీపై నేడు బీజేవైఎం సదస్సు..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

కాంగ్రెస్ పార్టీ విధించిన ఎమర్జెన్సీకి 50సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా,భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నేడు ఎడపల్లి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ విధించిన ఎమర్జెన్సీ,భారత ప్రజాస్వామ్యానికి చీకటి అధ్యాయానికి 50 సంవత్సరాలు అనే అంశంపై సదస్సు నిర్వహించబడుతుందని బీజేవైఎం మండలం అధ్యక్షుడు సాయి తెలిపారు. ఈ సదస్సు నేడు ఉదయం 10:00 గంటలకు ప్రారంభమవు తుందని ఎమర్జెన్సీ విధించిన నాటి పరిస్థితులు,భారత ప్రజాస్వామ్యంపై దాని ప్రభావం,భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ సదస్సులో ప్రధానంగా చర్చిస్తారన్నారు. బీజేవైఎం మండల అధ్యక్షుడు సాయి మాట్లాడుతూ, భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయమని పేర్కొన్నారు. ఈ సదస్సులో బీజేపీ నాయకులు, బీజేవైఎం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# పీఎం కిసాన్ పథకం పేరుతో సైబర్ మోసం...

### రూ. 2.03లక్షలు పోగొట్టుకున్న నిజామాబాద్ రైతు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన ఇందూరు శంకర్ అనే రైతు సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి రూ. 2.03 లక్షలు కోల్పోయారు. పీఎం కిసాన్ పథకానికి సంబంధించినదిగా భావించి వచ్చిన ఒక నకిలీ మెసేజ్ క్లిక్ చేయడం ద్వారా ఈ మోసం జరిగింది. ఈ ఘటనపై బాధితుడు గురువారం ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులకు శంకర్ ఇచ్చిన వివరాల ప్రకారం, జూన్ 23న పొలం పనులు చేస్తుండగా ఆయనకు పీఎం కిసాన్‌కు సంబంధించిన ఒక మెసేజ్ వచ్చింది. ఆ మెసేజ్‌లోని లింక్‌ను క్లిక్ చేయగానే, ఆయన ఫోన్‌కు వరుసగా ఓటీపీలు (వన్ టైమ్ పాస్‌వర్డ్‌లు) రావడం మొదలుపెట్టాయి. అనుమానం వచ్చి వెంటనే ఫోన్ నెట్ ఆఫ్ చేసుకున్నారు. ఆ తర్వాత ఆయన సిమ్ బ్లాక్ అయింది. జియో కార్యాలయానికి వెళ్లి పరిశీలించగా సిమ్ బ్లాక్ అయినట్లు ధృవీకరణ కావడంతో ఆయనకు మోసం జరిగిందని అనుమానం బలపడింది. మరుసటి రోజు బ్యాంకుకు వెళ్లి బ్యాలెన్స్ పరిశీలించగా, మొదట ఆయన ఖాతాలోకి రూ. 35,000 జమ అయ్యాయి. దీంతో ఇది నిజమైన పథకమేనని నమ్మారు. అయితే ఆ మరుసటి రోజుల నుండి విడతల వారీగా ఆయన ఖాతా నుండి మొత్తం రూ. 2,03,000 అదృశ్య మయ్యాయి. దీంతో తాను మోసపోయానని గ్రహించిన శంకర్, వెంటనే ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతకుముందు,తన కూతురు ఫీజు కట్టడం కోసం ఖాతాలో ఉన్న మరో లక్ష రూపాయలను వాడుకున్నట్లు కూడా బాధితుడు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఇలాంటి సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, ఓటీపీలను ఎవరితోనూ పంచుకోవద్దని పోలీసులు సూచిస్తున్నారు.

## జాన్కంపేట్ లో రేషన్ దుకాణంలో విజిలెన్స్ తనిఖీలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం జానకంపేట గ్రామంలోని రేషన్ దుకాణంపై గురువారం విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రేషన్ పంపిణీలో పారదర్శకత, లబ్ధిదారులకు సరైన సేవలు అందుతున్నాయో లేదో పరిశీలించడమే ఈతనిఖీల ప్రధాన ఉద్దేశ్యమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు స్థానిక ప్రజలతో మాట్లాడి, రేషన్ దుకాణం నిర్వాహకులు వారికి రేషన్ ఎలా అందిస్తున్నారనే దానిపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. పంపిణీ విధానంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా, లేదా సక్రమంగా అందుతుందా అనే విషయాలపై వివరాలు సేకరించారు. అనంతరం, అధికారులు దుకాణంలోని స్టాక్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. నిల్వలు, పంపిణీ రికార్డులను సరిపోల్చి చూశారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా లబ్ధిదారులకు అందాల్సిన సరుకులు సక్రమంగా అందుతున్నాయని నిర్ధారించుకోవడానికి ఈ తనిఖీలు చేపట్టారు. తనిఖీ అనంతరం అధికారులు సంబంధిత వివరాలను నమోదు చేసుకున్నారు. ఎన్ఫోర్స్మెంట్ విభాగం చేపట్టిన ఈ చర్యలు ప్రజలకు నాణ్యమైన రేషన్ సేవలు అందించడానికి దోహదపడతాయని వారు పేర్కొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
28-06-2025


# కామ్రేడ్ డీవీకే ఆశయాలు కొనసాగిద్దాం

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

విప్లవోద్యమ నాయకుడు, ఆదర్శ కమ్యూనిస్టు, ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ డీవీ కృష్ణ 3వ వర్ధంతి సభ సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ అర్బన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రేడియో స్టేషన్ ఎదురుగా డీవీకే నగర్ లో జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ కామ్రేడ్ డి. వి. కృష్ణ ఆదర్శ కమ్యూనిస్టు అని, విప్లవోద్య మానికి, ఆయన చేసిన కృషి అజరామరం అని కొనియాడారు. కామ్రేడ్ డీవీకే సైద్ధాంతిక, రాజకీయ రంగాల న్నింటినీ నిశితంగా పరిశీలన చేసి సరైన సిద్ధాంతం కోసం మొక్కవోని పోరాటం చేశాడన్నారు. 50 సంవత్సరాల విప్లవ జీవిత మంతా విప్లవోద్యమం నిర్మించడానికి, అతి వాదాన్ని మితవాదాన్ని వ్యతిరేకించి నిలబడ్డాడని అన్నారు. పార్టీని సరైన పంథాలో తీర్చిదిద్దడానికి కృషి చేశాడన్నారు. కామ్రేడ్ డీవీ కృష్ణ ఆశలు, ఆకాంక్షలు, ఆశయాలు ఉన్నతమైన



వన్నారు. ఆయన ఆశయాల కొనసాగింపే ఆయనకు మన మిచ్చే వినమ్ర విప్లవాంజలి అవుతుందన్నారు. దేశంలో ప్రజా స్వామ్యం, రాజ్యాంగం, లౌకికత్వం ప్రశ్నార్థకంగా మారుతున్న పరిస్థితి ఉన్నదన్నారు. పాలకవర్గాలు ప్రజలకు నాణ్య మైన విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించకుండా, ప్రజా వ్యతిరేక చర్యలను అవలంబిస్తు న్నాయ న్నారు. ప్రైవేటీకరణ కార్పొరే టీకరణ విధానాలను వేగంగా అమలు చేస్తున్నా యన్నారు. ఈ పాలకవర్గాల ప్రజా వ్యతిరేక విధానాల వ్యతి రేకంగా పోరాడాల్సిన బాధ్యత మన మీద ఉందన్నారు. ప్రజా ఉద్య మాలతో పాలకవర్గాల మెడలు వంచడమే కామ్రేడ్ డీవీకేకు నిజమైన నివాళి అవుతుందన్నారు. ఈ వర్ధంతి సభలో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం. నరేందర్, నిజామాబాద్, బోధన్ డివిజన్ కార్యదర్శులు ఎం. వెంకన్న, డీ. రాజేశ్వర్, నగర కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు కే. గంగాధర్, బి. మల్లేష్, సి. హెచ్. సాయన్న, డి. కిషన్ బి. మురళి, పి. సాయన్న పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి. గోదావరి, కే. సంధ్యారాణి, జిల్లా కార్యదర్శి కే. గణేష్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా టియుసిఐ జిల్లా నాయకులు కిరణ్, రవి అరుణోదయ జిల్లా నాయ కులు కే.గంగారం, చరణ్,రమేష్ వివిధ ప్రజా సంఘాల నాయకులు శకుంతల,నర్సక్క, అమూల్య, మంజుల, గంగా ధర్, మల్లవ్వ మహిపాల్, సృజన్, శాంతి కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కృష్ణా రావు..

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఫిరోజ్ గూడా లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లితండ్రులు ఆశయాలను నెరవేరుస్తూ విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తల్లితండ్రులు కూడా విద్యార్థులకు ఏది ఇష్టమైతే అది చదివించేటట్లు చూసి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, ఉపాధ్యాయులు.. తదితరులు పాల్గొన్నారు...

## మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు...

**న్యాయమూర్తి సాయిశివ..**



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సాయి శివ సూచించారు. డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి కొత్త బస్ స్టాండ్ వరకు మత్తు పదార్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మాదక ద్రవ్యాల వలన జరిగే అనర్థాల గురించి వివరించారు.యువత మత్తు పదార్థాలకు బానిస కాకూడదని, ఇది వ్యక్తిగతంగా మాత్రమే కాదు, సమాజానికీ హానికరమని అన్నారు.మాదక ద్రవ్యాలు,మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని అన్నారు. డ్రగ్స్ కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి పూజిత, ఏసీపీ శ్రీనివాస్, సీఐ లు వెంకటనారాయణ, విజయ్ బాబు, ఎస్ఐ లు, న్యాయవాదులు,వైద్యులు,కోర్ట్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## అమ్రాద్ జెడ్ పి హెచ్ ఎస్ లో జాతీయ మత్తు పదార్థ వ్యసన దినోత్సవ అవగాహన కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

జాతీయ మత్తు పదార్థ వ్యసన నిరోధక దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమ్రాద్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాక్లూర్ మండలం సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ హాజరై విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలియజేస్తూ మత్తు పదార్థాలు శారీరకంగా సామాజికంగా, మాన సికంగా ఎంతో నష్టాన్ని కలిగి చేస్తాయని తెలియజేశారు. విద్యార్థులందరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్. సురేష్, ఉపాధ్యాయ బృందం మమత, జలజ, నీరజ, రమేష్, సాయన్న, వ్యాయామ ఉపాధ్యాయురాలు అనురాధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదర్శం ఆ ఉపాధ్యాయుడు



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్

నేటి రోజుల్లో తమ పిల్లలను కార్పోరేట్ స్థాయి విద్యాసంస్థల్లో చదివించి పిల్లల్ని ప్రయోజకులుగా చేయాలనుకున్న పలువురికి ఈ ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆదర్శంగా నిలిచాడు. ఆయన ఒక ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తూ పేదల విద్యారులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను, సౌకర్యాలను వినియోగించుకుంటు మంచి ఫలితాలు సాధిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో తన కుమారున్ని చేర్పించాలని సంకల్పించాడు. సాలురా మండల కేంద్రానికి కన్నే శంకర్ జాడి గ్రామంలో ని ప్రభుత్వ పాటశాలలో ఎస్జీటీ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. సాలురా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాటశాలలో శంకర్ సంకల్పంతో ప్రైవేట్ పాటశాల్లో విద్యాబ్యాసం చేస్తున్న శంకర్ కుమారుడు సిద్ధాంత్ ను సాలురా ప్రభుత్వ పాటశాలలో చేర్పించి పలువురు ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచాడు. పలువురు ఆయనను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## జీజీహెచ్, మెడికల్ కళాశాలలను సందర్శించిన కలెక్టర్, హెల్త్ డైరెక్టర్

**అందుబాటులో ఉన్న సదుపాయాల పరిశీలన**

**వైద్య విభాగాల అధిపతులతో సమీక్ష**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వైద్య కళాశాలలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ గురువారం సందర్శించారు. వివిధ విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఆసుపత్రిలో ఐ.సీ.యు, ఆర్.ఐ.సీ.యు, ల్యాబ్, బ్లడ్ బ్యాంకు, టీ.హబ్ తదితర వాటిని తనిఖీ చేశారు. వైద్య కళాశాలలో ఫిజియాలజి, అనాటమీ, హెమటాలజి ల్యాబులు, లైబ్రరీ, లెక్చర్ హాల్ ఇతర విభాగాలను సందర్శించారు. అనంతరం జీజీహెచ్ సూపరింటెండెంట్ ఛాంబర్లో ఆయా విభాగాల అధిపతులతో సమావేశమై అన్ని అంశాలపై కూలంకషంగా చర్చించారు. ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఇంకనూ కొత్తగా సమకూర్చాల్సిన సదుపాయాలు తదితర వాటి గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) మార్గదర్శకాలకు అనుగుణంగా సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు కొత్తగా ఏయే సదుపాయాలు, వైద్య పరికరాలు, యంత్రాలు అవసరం అన్నది గుర్తిస్తూ సమగ్ర నివేదిక సమర్పించాలని ఆసుపత్రి సూపరి ంటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రసాద్ లను ఆదేశించారు. ఈ నివేదికను అనుసరిస్తూ సదుపాయాల మెరుగుదల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. ఆసుపత్రి, మెడికల్ కాలేజీల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, తమ దృష్టికి తేవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ప్రజలకు సంతృప్తికరంగా వైద్య సేవలు అందించాలని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకోవాలని సూచించారు. అన్ని విభాగాల పనితీరు మరింతగా మెరుగుపడేలా అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, వైద్య సేవల్లో జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. తాను క్రమం తప్పకుండా ఆసుపత్రిని తనిఖీ చేస్తానని, వైద్య సేవల్లో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. జీజీహెచ్ ఆధ్వర్యంలో అందిస్తున్న అధునాతన వైద్య సేవల గురించి ప్రజలకు తెలిసేలా చూడాలని, తద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు పట్ల ప్రజల్లో నమ్మకం పెంపొందుతుందని సూచించారు. వైద్య కళాశాలలో జాతీయ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, తద్వారా ఎన్ఎంసీ అనుమతుల మంజూరీలో ఇబ్బందులకు ఆస్కారం ఉండదని కలెక్టర్ సూచించారు. వైద్య విద్యార్థులు సంఖ్యకు అనుగుణంగా ప్రొఫెసర్ లు, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు, బోధనేతర సిబ్బంది ఉండాలన్నారు. ఆయా విభాగాలలో ఖాళీలు ఉంటే, వాటి వివరాలను సమర్పించాలని కళాశాల ప్రిన్సిపాల్ కు సూచించారు. వీరి వెంట డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, వైద్య విభాగాల అధిపతులు ఉన్నారు.

## ఎల్ హెచ్ పి ఎస్ జూలై 3న జరుగు ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

**ఎల్ హెచ్ పి ఎస్ ఆవిర్భావ సభ కరపత్రాలు ఆవిష్కరించిన**

**బోడ లక్ష్మణ్ నాయక్, ఆంగోత్ చందులాల్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మహబూబాబాద్ జూన్ 26 : లంబాడి హక్కుల పోరాట సమితి (నగారా భేరి) ఎల్ హెచ్ పి ఎస్ 28వ వార్షికోత్సవ సభ కు సంబంధించిన కరపత్రాలను మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ లక్ష్మణ్ నాయక్, జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్ మాట్లాడుతూ..... జూలై 3న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరుగు ఎల్ హెచ్ పి ఎస్ 28 సంవత్సరాల వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని కోరారు. ఎల్ హెచ్ పి ఎస్ 1997 జులై 1న ఆవిర్భవించిందని, నాటి నుండి నేటి వరకు ఎన్నో పోరాటాల మూలంగా ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు తేజావత్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో, హక్కులను సాధించడంలో కీలక పాత్ర పోషించిందని అన్నారు. తండాలను, గుడాలను గ్రామపంచాయతీలు గా చేయడంలో ఎల్ హెచ్ పి ఎస్ పాత్ర కీలకమని అన్నారు. తెలంగాణలో బంజారాలకు 10% రిజర్వేషన్ కల్పించడంలో ఎల్ హెచ్ పి ఎస్ ఉద్యమాల ఫలితమే అని అన్నారు. రాబోయే రోజుల్లో



గోరుబోలి భాషలో 8వ షెడ్యూల్లో చేర్చే వరకు ఎల్ హెచ్ పి ఎస్ కేంద్రంతో పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు ముడ్ రవి నాయక్, బానోత్ నాయక్, గోలియా నాయక్, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, మత్తు పదార్థాల రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**మాదకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత.**



టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్.

గంజాయి, మత్తు పదార్థాల రహిత సమాజాన్ని నిర్మిద్దామని, మాదక ద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యతని మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ అన్నారు. మాక్లూర్ మండల మానిక్ బండార్ ఉన్నత పాఠశాలో మాదక ద్రవ్యాల వినియోగం పై విద్యార్థిలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా మాక్లూర్ ఎస్ ఐ హాజరై మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మూలనకు ప్రతి ఒకరు సహకరించాలని స్కూల్ విద్యార్థిని విద్యార్థులతో అన్నారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు.పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు.యువత మత్తుకుఅలవాటు పడి,బంగారు భవిష్యత్తును, జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రాజశేఖర్ తోపాటు ఎ ఎస్ ఐ గంగాధర్, ఎం ఈ ఒ సత్య నారాయణ, పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యా యిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి

**ప్రభుత్వ విద్య సంస్థలలో సమస్యలు పరిష్కరించాలి**

**పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. వి. శ్రీకాంత్**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని పి డి ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. వి. శ్రీకాంత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిజామాబాద్ నగరంలో జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ లైబ్రరీలో లో నిజామాబాద్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వీ శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లాలో యూనివర్సిటీ ఉన్నా గాని ఇంజనీరింగ్ కాలేజ్ లేదని, ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల విద్యార్థులు ఇంజినీరింగ్ చేయాలంటే హైదరాబాద్ వెళ్ళాల్సి వస్తుందని, జిల్లాకు కళాశాల ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ తో సహా ప్రజాప్రతినిధులు అనేక సార్లు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మంత్రులు ఉన్న జిల్లాలలో ఇంజనీరింగ్ కళాశాలలు మంజూరు చేయించు కుంటు న్నారని విమర్శించారు. విద్యారంగం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందనీ అనేక ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేక శిథిలవ్యవస్తలో ఉన్నాయని, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు సర్టిఫికెట్లు యాజమాన్యాలు ఇవ్వటం లేదని అన్నారు. రాష్ట్రంలో ప్రవేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నాయని ఫీజుల నియంత్రించడానికి ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావడం లేదని అదేవిధంగా విద్యా హక్కు చట్టాన్ని కూడా సక్రమంగా అమలు చేయడం లేదని అన్నారు. విద్యారంగ సమస్యలు వెంటనే రాష్ట్రప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్. గౌతం కుమార్, జన్నారపు రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, జిల్లా కమిటీ సభ్యులు దేవిక, నిఖిల్, సాయినాథ్, హుస్సేన్, శ్రీకాంత్ తదితదిరులు పాల్గొన్నారు

TIMES OF VARTHA (27-06-2025)m_times of varha main (13-2).qxd 6/27/2025 6:22 AM Page 4



# గంజాయి, మత్తు పదార్థాల రహిత జిల్లాకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత**

**డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం, డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం**

**స్వల్ప ఆనందం కోసం జీవితాలు నాశనం చేసుకోవద్దు**

**నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

గంజాయి, మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పిలుపునిచ్చారు. యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య స్కూల్ విద్యార్థిని విద్యార్థులతో పాత కలెక్టర్ కార్యాలయం నుంచి రాజీవ్ గాంధీ ఆడిటరియం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా నిజామాబాదు విద్యార్థిని విద్యార్థులకు, ప్రజలకు యువకులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 2015 సంవత్సరం వరకు దాదాపు 15 లక్షల మంది ఈ డ్రగ్స్ కు బానిసలు అయినట్టు రికార్డులో ఉందన్నారు. ఈ డ్రగ్స్ నియంత్రణ కోసం కష్టపడే వారు ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిలా పనిచేయాలని, యువత బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని, మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. డ్రగ్స్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరము డ్రగ్స్ కు దూరంగాఉందాం.. బంగారు తెలంగాణ సాకారం చేసుకుందాం అని తెలియజేశారు. ఈ డ్రగ్స్ ర్యాలీ పోలీస్ కమీషనర్ జండా ఊపి ప్రారంభించిన తదుపరి పాత కలెక్టర్ కార్యాలయం నుంచి ప్రారంభమై జిల్లా ఫైర్ స్టేషన్, రాష్ట్రపతి రోడ్డు, ఖలీల్ వాడి, రాజీవ్ గాంధీ ఆడిటరియం వరకు ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఐఏఎస్కరోలినా ఛాంగ్ ఎన్. మావీ, నిజామాబాదు అదనపు పోలీస్ కమీషనర్ ( అడ్మిన్ ) బస్వా రెడ్డి, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రసూల్ బి, ఎక్సైజ్ సూపర్డెంట్ మల్లారెడ్డి, డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, నిజామాబాదు ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, విద్యార్థులు, ఎన్సీసీ క్యాడేట్స్, అంగన్వాడీ టీచర్స్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు ఏఎస్ఐలకు ఎస్సైలుగా ప్రమోషన్







టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఏఎస్ఐలు ఎస్ఐలుగా పదోన్నతులు పొందారు. తెలంగాణ రాష్ట్ర డిజిపి సార్ ఆదేశానుసారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎస్. రాజు (ఏఎస్ఐ) రుద్రూర్ పోలీస్ స్టేషన్, జవాన్ భీమ్రావు (ఏఎస్ఐ) సి.సి.ఎస్ నుంచి ఎస్సైలుగా ఇద్దరు ప్రమోషన్ పొందారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ప్రమోషన్ పొందిన ఎస్సై లను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శికి ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన రామడుగు లక్ష్మణ్ ను గురువారం సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని రామకృష్ణాపూర్ లోని ఎస్ఆర్ఏ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించి, మొక్కను అందించి, చిత్రపటాన్ని బహూకరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు, అడ్వకేట్ రాజలింగు మోతె మాట్లాడుతూ, సిపిఐ జిల్లా కార్యదర్శిగా రామడుగు లక్ష్మణ్ ను రెండోసారి ఏకగ్రీవ ఎంపిక కావడం హర్షణీయమన్నారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు వేల్పుల వెంకటస్వామి, రమేష్, సురేందర్ లు పాల్గొన్నారు.

# స్ట్రక్చరల్ ఒప్పందాలపై ఆదేశాలు ఇచ్చేలా ఒత్తిడి తేవాలి

**ఎస్సీఈయూ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాజారెడ్డి, మంద నరసింహారావు**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటియుసి తో గత సంవత్సరం సింగరేణి డైరెక్టర్ (పా) వద్ద నిర్వహించిన స్ట్రక్చరల్ సమావేశాల్లో పలు అంశాలపై అంగీకారం కుదిరిందని, మరికొన్ని అంశాలపై చైర్మన్ వద్ద జరిగిన స్ట్రక్చరల్ సమావేశంలో అంగీకారం జరిగిందని తెలిపిన ఏఐటీయూసీ నాయకులు, వీటన్నింటి పైన ఈ స్ట్రక్చరల్ సమావేశాల్లో ఆదేశాలు ఇప్పించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు లు గురువారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ముఖ్యంగా సింగరేణి కార్మికుల సొంతింటి కల, మారుపేర్లు విజిలెన్స్ పెండింగ్ అంశాలు, అలవెన్స్ లపై ఐటి మాఫీ వంటి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల తోపాటు కోలిండియాలో లేని 11 రకాల అలవెన్సులు, సింగరేణి క్యాంటీన్లలో పెరిగిన ధరలకు అనుగుణంగా సరుకుల రేట్లు పెంచి, యాజమాన్యమే క్యాంటీన్ లను నడిపించడం, ఈపి ఆపరేటర్లకు టైం బాండ్ పదోన్నతులు, మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్స్, ఈపీ ఆపరేటర్లు మెడికల్ అన్ ఫిట్ అయినప్పుడు సర్ఫేస్ లో అదే డిజిగ్నేషన్ పై ఉద్యోగం కల్పించడం, ట్రేడ్ మెన్స్ లకు జ్యూరిడిక్షన్ అమలు చేయడం, కార్మికులు సామాన్లు భద్రపరచుకునేందుకు సేఫ్టీ లాకర్ లు ఏర్పాటు వంటి సమస్యలపై ఇప్పటివరకు ఎటువంటి ఉత్తర్వులు ఇవ్వలేదని గుర్తు చేశారు. వీటిపై ఈసమావేశంలో యాజమాన్యాన్ని ఒప్పించి, వెంటనే ఉత్తర్వులు ఇప్పించాలన్నారు. లేని పక్షంలో కార్మికులలో గుర్తింపు సంఘానికి భంగపాటు తప్పదన్నారు. కోలిండియాలో పెరిగి అమలు అవుతున్న టిఏ, డిఏలను సింగరేణిలో అమలు చేయడం, ఆగిన మెడికల్ బోర్డు పునరుద్ధరణ, ముఖ్యంగా సింగరేణి నుంచి నైని బ్లాక్ కు ఎవరు వెళ్ళడానికి ఆసక్తి చూపకపోతే జూనియర్ లను పంపిస్తామని బెదిరింపులు గురి చేయడం మానుకొని, ప్రత్యేక నోటిఫికేషన్ ఇచ్చి రిక్రూట్ చూడాలన్నారు. లాభాల వాటాను ప్రతి సంవత్సరం జూలైలో ఇచ్చేలా ఒప్పందం చేసుకోవాలని, నూతనంగా తీసుకువచ్చిన పదోన్నతి పాలసీల్లో పలు సవరణలు చేయాలని, ప్రస్తుత ధరలకు అనుగుణంగా నిమ్స్ టారిఫ్ రేట్లు పెంచాలన్నారు. సింగరేణి కార్మికులకు సింగరేణి ఆసుపత్రిలలో మందుల కొరత లేకుండా చూడాలని, కంపెనీ అవసరాల నిమిత్తం సర్ఫేస్ పెట్టుకోమని బోర్డు వేసినప్పుడు సర్ఫేస్ పెట్టుకున్న కార్మికులకు బేసిక్ తగ్గించే విధానాన్ని రద్దు చేయాలని, తదితర డిమాండ్లపై చర్చించాలని కోరారు.

# మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

**ప్రజలందరూ భాగస్వాములు కావాలి.. బెల్లంపల్లి ఏసిపి ఏ రవి కుమార్**

**గంజాయి నిర్మూలనే ధ్యేయంగా పోలీస్ శాఖ భారీ అవగాహన ర్యాలీ**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించాలనే గొప్ప లక్ష్యంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని బెల్లంపల్లి ఏసిపి ఏ రవి కుమార్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని, మందమర్రి సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం మాదకద్రవ్యాల నిర్మూలన భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై, జెండా ఊపి, ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ పట్టణంలోని సింగరేణి మైదానం నుండి మార్కెట్ మీదుగా కొనసాగింది. ఈ భారీ ర్యాలీలో సింగరేణి ఏరియా జీఎం జి దేవేందర్, ఇతర సింగరేణి అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, యువత, రాజకీయ నాయకులు, మహిళలు, పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. మత్తుకు బానిసలై, బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకండి అంటూ నినాదాలతో విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించి, ప్రజలలో చైతన్యం నింపారు. అనంతరం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులు, యువత ప్రతిజ్ఞ చేసి, యాంటీ డ్రగ్ సోల్జర్స్ గా సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఏసిపి రవి కుమార్ మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని, అలాంటి యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలై, పురోగతికి, ఉజ్వల భవిష్యత్తుకు స్వయంగా అవరోధాలు సృష్టించుకోవద్దని సూచించారు. సమాజం నుండి మాదకద్రవ్యాలను సమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ గంజాయి వంటి మత్తుపదార్థాల అమ్మకం, వాడకంపై కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. సింగరేణి ఏరియా జీఎం దేవేందర్ మాట్లాడుతూ, చెడు వ్యసనాల వల్ల యువత ఆరోగ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేసుకోవడమే కాకుండా, చట్టవ్యతిరేక కార్యకలాపాలలో చిక్కుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మత్తు అనే మహమ్మారి నుండి మన యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, సరదాగా మొదలయ్యే అలవాటే వ్యసనంగా మారి, జీవితాలను నాశనం చేస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేయకుండా, విద్యార్థులు తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలిని కోరారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే ఉపాధ్యాయులకు, యాంటీ-డ్రగ్ కమిటీలకు లేదా డయల్ 100, 1908 నెంబర్లకు ఫోన్ చేసి, పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, జి రాజశేఖర్ వి ప్రవీణ్ కుమార్, ఆంజనేయులు లు, సింగరేణి ఏరియా ఎస్ఓటు జీఎం విజయ్ ప్రసాద్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు, పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# కార్పొరేషన్ ఉద్యోగులకు హెచ్ఆర్ఏ పెంచాలి

**టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి**

**రాష్ట్ర కమిటీ దృష్టికి జిల్లా ఉద్యోగుల సమస్యలు**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన మంచిర్యాల, ఇతర కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు హెచ్ఆర్ఏ పెంచాలని, 317 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి కోరారు. టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ అధ్యక్షతన గురువారం హైదరాబాద్ నాంపల్లిలోని టీఎన్జీవో భవనంలో నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశానికి జిల్లా నుండి ఆయన, జిల్లా కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ డిఏ లు, పిఆర్సి చెల్లించేలా కృషి చేయాలన్నారు. అదేవిధంగా నూతన పెన్షన్ విధానం తొలగించి, పాత పెన్షన్ విధానం ఓపిఎస్ ను ఇవ్వాలని కోరుతూ తదితర ఉద్యోగుల సమస్యలను సంఘం రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య లు పాల్గొన్నారు.

# పట్టాలెక్కిన కారు

శంకర్పల్లి: రైళ్లు రయ్ రయ్ మని దూసుకెళ్లే పట్టాలపై కారుతో వెళ్తూ కలకలం సృష్టించింది ఓ మహి ళ. దీంతో నిత్యం ఉదయం సమయంలో రద్దీగా ఉండే ట్రైన్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సినిమాలలో మాత్రమే కనిపించే ఈ దృశ్యాలు నిజం చేసింది ఆ మహిళ.. రీల్స్ పిచ్చో, మతిస్థిమితం లేకనో, ఏదైనా మాదక ద్రవ్యాల ప్రభావంతో చేసిందో కానీ ఈ సంఘటన దేశ వ్యాప్తంగా సంచలనంగా మారింది. వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలం కొండకల్ రైల్వే గేటు నుండి ఓ మహిళ తన కియా కారుతో పట్టాలపైకి దూసుకొచ్చింది. కొండకల్ గేటు, చిన్న శంకర్ పల్లి గేటుల మీదుగా శంకర్ పల్లి స్టేషన్ వైపుకు దూసుకువస్తుండగా స్థానికులు ఆపటానికి ప్రయత్నిస్తే ఖాతరు చేయలేదు. ఈ ఘటనతో రైళ్లు ఎక్కడికక్కడ నిలిచి పోయాయి. రైళ్లోని ప్రయాణికులు, స్థానిక ప్రజలు ఎట్టకేలకు ఆమెను పట్టుకొని, కారును పక్కకు తోసేశారు. కార్కు నెంబర్ ప్లేట్ కూడా పెట్టుకోలేదు. ఆమె తన వద్ద ఉన్న నాన్ కత్తితో వీరిపై దాడికి ప్రయత్నించింది. ఆ మ హిళ చేతులను కట్టేసి పోలీసులకు సమాచారం అందించారు.

# ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో నిర్మితమవుతున్న 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వైద్యరంగ అభివృద్ధి దిశగా చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ క్రమంలో లక్షెట్టిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రితో స్థానిక ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు సహకారం అందించాలి

**వర్ధన్నపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగా అనిల్**

**ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ట్యాంక్ బహూకరణ**

వర్ధన్నపేట,జూన్26,టైమ్స్ ఆఫ్ వార్త:

ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి చెందాలంటే గ్రామస్తుల కృషి, సహకారం ఎంతో అవసరమని వర్ధన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగా అనిల్ కుమార్ అన్నారు. గురువారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు 1000 లీటర్ల సామర్థ్యం కలిగిన ఫోర్ లేయర్స్ సింటెక్స్ వాటర్ ట్యాంక్ ను వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని కృష్ణ జ్యువెలర్స్ యజమాని ప్రకాష్ బహూకరించారు. వాటర్ ట్యాంక్ బహుకరించిన ప్రకాశం ను ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థుల అవసరతను దృష్టిలో పెట్టుకొని పాఠశాలకు తన వంతుగా సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ బడులను అభివృద్ధి చేసుకునేందుకు గ్రామస్తులు ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వ బడి అభివృద్ధికి గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు, ఎన్నారైలు, పూర్వ విద్యార్థుల సహకారం ఎంతో అవసరం అన్నారు. మనబడినీ మనం బాగు చేసుకుని ఎంతో మంది పేద విద్యార్థులకు కార్పొరేట్ కు దీటుగా ఉచితంగా ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్యను బోధిస్తున్నామని ఎంతమంది విద్యార్థులు స్కూల్లో చేరిన ఉత్తమ విద్యను బోధించేందుకు ఉపాధ్యాయులము సిద్ధంగా ఉన్నామని విద్యార్థుల మౌలిక వసతుల కల్పనకు గ్రామస్తులు ముందుకు వచ్చి తమ వంతుగా



సహకారం అందించాలని కోరారు. వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాలను ఉన్నత స్థానంలో ఉంచే విధంగా కృషి చేయాలని, గ్రామస్తుల సహకారం ఉంటేనే ప్రభుత్వ పడి బాగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుసుమ కుమారస్వామి, మనుజందర్ రెడ్డి, అశోక్, బరిగల దేవయ్య, కళ్యాణి, రోహిణి , ఫిజికల్ డైరెక్టర్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
28-06-2025


# బయ్యారం చెరువుకు గోదావరి నీరు ఇవ్వాలి

## వామపక్షాల నిరసన ఉద్యమం

టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి – మహబూబాబాద్




బయ్యారం చెరువుకు గోదావరి నీరు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీలు చేపట్టిన నిరసన కార్యక్రమం ఉధృతంగా సాగింది. సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, సీపీఎం, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్, సీపీఐ పార్టీలు సంయుక్త ఆధ్వర్యంలో బయ్యారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట పికెటింగ్ నిర్వహించారు. వర్షాధార వ్యవసాయానికి బదులు నీటి ఆధార వ్యవసాయాన్ని కల్పించాలంటే సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని బయ్యారం చెరువుకు ఇవ్వాల్సిన అవసరం ఉందని నాయకులు స్పష్టం చేశారు. కాలువలు శిథిలమైపోయాయని, వర్షం వచ్చినా చెరువులోకి నీరు చేరకముందే వృథా అవుతోందని వాపోయారు. 13వ శతాబ్దానికి చెందిన బయ్యారం చెరువు కేవలం ప్రాచీన వారసత్వం మాత్రమే కాకుండా, 25 వేల ఎకరాలకు జీవనాధారం. అయినా ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల నేటికీ చెరువును పునరుద్ధరించేందుకు ఏ మూలధనమూ కేటాయించలేదు. మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుగా గుర్తింపు పొందినప్పటికీ అభివృద్ధి పనులు ప్రారంభం కాలేదని మండిపడ్డారు. ప్రస్తుత పరిస్థితుల్లో మున్నేరు నీటిని ముందుగా బయ్యారం, గార్ల చెరువులకు విడుదల చేయాలని, సీతారామ ప్రాజెక్టు నుంచి గోదావరి నీటిని పైపుల ద్వారా పంపించే ప్రణాళికను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రివర్స్ డిజైన్‌తో మెట్టు ప్రాంతాలకు నీరు తరలించడం అన్యాయమని వ్యాఖ్యానించారు. ఇల్లందు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నీటి సమస్యపై మౌనం పాటించడం వల్లే ప్రభుత్వాలు బాధ్యతల నుంచి తప్పించుకుంటున్నాయని విమర్శించారు. పాలక పక్ష నాయకులు అధికారాల ఆశతో ప్రజల సమస్యలపై స్పందించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. "బయ్యారం చెరువును చైతన్యవంతం చేయాలంటే మాటలు కాదు... కార్యాచరణే అవసరం," అని వామపక్ష నాయకులు గౌని ఐలయ్య, మంద రాజన్న, ములుకూరి జగ్గన్న, సారిక శ్రీను తదితరులు స్పష్టం చేశారు. ప్రజల్లో అసహనం పెరుగుతోందని, అవసరమైతే ఉద్యమం మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్షా పార్టీల నాయకులు బిల్లా కంటి సూర్యం, నంబూరి మధు, కళింగ రెడ్డి, భానోతు దేవేందర్, రామగిరి బిక్షం, తుడుం వీరభద్రం, యాకోబ్, మోహన్, యాకయ్య, నాగేశ్వరరావు, జాన్మియ, స్వామి, శేషు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయం ముందున్న డబ్బాలను తొలగిస్తాం

## ఎమ్మార్వో దయానంద్ వెల్లడి

టైమ్స్ అఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి పట్టణంలోని ఎంపీడీవో ఆఫీస్ ఆవరణ గోడకు ఆనుకొని ఉన్న డబ్బాలను గ్రామ ప్రజలు గత రెండు సంవత్సరాల నుండి ఎన్నోసార్లు కాలువలో చెత్తాచెదారాలతో మురికి నీరు చేరి దుర్గంధ వాసనలతో దోమలతో మా వీధి ప్రజలు రోగాల పాలు అవుతున్నామని ఎన్నోసార్లు ఎంపీడీవో అధికారికి ఎమ్మార్వో అధికారికి గ్రామ ప్రజలు నివేదికలు ఇచ్చినప్పటికీ పట్టించుకోకపోవడం దురదృష్టకరమనుకున్నారు. కానీ ఈరోజు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తుంగతుర్తి తాసిల్దార్ దయానంద్ ఈ వీధి మురికి కాలువపై ఉన్న డబ్బాలను 48 గంటలలో తొలగిస్తామని హెచ్చరికలు జారీ చేశారు.గత నెలలో రెండుసార్లు ఈ కాలువపై ఉన్న డబ్బాల వారికి తొలగించాలని మెమోలను జారీ చేశాము అయినప్పటికీ వారే స్వతగా తీసివేయాలని చెప్పినప్పటికీ ఆ డబ్బా కొట్టు వారు తీసివేయకపోవడంతో మా రెవిన్యూ శాఖ తరపున 48 గంటల టైం లో డబ్బాకోట్ల వారికి తొలగిస్తామని తెలియపరచడం జరిగిందన్నారు. కావున అందరికీ తెలియపరచడం జరిగింది కావున మీయొక్క డబ్బాలను మీ ఇష్టం వచ్చిన దగ్గర పెట్టుకున్నట్లయితే మురికి కాలువలను బాగు చేయించిన తర్వాత గ్రామపంచాయతీ ఆదేశాల మేరకు మీరు డబ్బాలు పెట్టుకోవాల్సి వస్తుంది లేనియెడల ఇక్కడ డబ్బాలు పెట్టడానికి మీకు ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదు గ్రామపంచాయతీకి ఎలాంటి రుసుములు కూడా కట్టడం లేదు కావున వాటిని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఇక్కడ ఎంపిడిఓ ఆఫీస్ ముందు మురికి కాల్వ పై ఉన్న డబ్బాలను పోలీస్ ప్రొటెక్షన్ తో తీసివేయడం మేము ఇచ్చిన గడువు దాటిన తర్వాత చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిబ్బంది పలువురు వీధి ప్రజలు డబ్బా కొట్టు నిర్వాహకులు పాల్గొన్నారు..

# మత్తు పానీయాలను సేవించడం నేరం




## సిఐ నరసింహారావు,ఎస్ఐ క్రాంతి కుమార్ వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

మత్తు పానీయాలకు ఎవరైనా బానిసలుగా మారితే వారు మత్తు పదార్థాలు వాడినట్లు తెలిస్తే పోలీసులను సంప్రదించండి సీఐ నరసింహారావు వెల్లడించారు. తుంగతుర్తి మండలంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి తెలంగాణ తల్లి చౌరస్తా మీదుగా గాంధీ విగ్రహం వద్ద పలు పాఠశాలల విద్యార్థులు,విద్యార్థినీలు ఈరోజు మత్తు పానీయాలను విడనాడాలి విద్యార్థులు మంచి నడవడితో మెలగాలి అని తుంగతుర్తి మెయిన్ రోడ్డు పై విద్యార్థులతో ప్రమాణం చేయించిన మత్తు పానియాలను విడనాడాలి ఆరోగ్యంగా చదువుకోవాలి విద్యావంతులు కావాలి అనే నినాదంతో విద్యార్థులు ముందుకు వెళ్లాలని ఎవరైనా గంజాయి గుట్కా మత్తు పదార్థాలు సేవించినట్లు కనిపిస్తే పోలీసులను సంప్రదించండి అన్నారు. మీ పేరును గోపియంగా ఉంచుదాం అని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈరోజు రాష్ట్ర మొత్తం మత్తు పానీయాలపై నిషేదించాలని అవగాహన సదస్సుల ద్వారా గత 20 రోజుల నుండి అన్ని మండలాలలో సర్కిల్ సిఐలు,ఎస్సైలు,పోలీస్ కళాకారులచే ఆటపాటలతో మత్తు పానీయాలను విడనాడాలి అనే ప్రోగ్రాం పై చదువుకునే విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అవగాహన సదస్సుల ద్వారా పలు గురుకుల పాఠశాలలో కూడా ఈ అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా తుంగతుర్తి నియోజకవర్గం ఆప్కారి సిఐ రజిత మాట్లాడుతూ యువకులు మత్తు పదార్థాలను విడనాడినప్పుడే మీరు మంచి మార్గంలో నడుస్తున్నప్పుడే మీ విద్య అభివృద్ధి చెందుతుంది మీరు మంచి మార్గంలో నడిచినప్పుడే మీ తల్లిదండ్రులు మిమ్ములను గౌరవిస్తూ మీకు వారి సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తారు అన్నారు.విద్యార్థులు చదువు లేనిది ఈరోజు ఉద్యోగాలు లేని వారు చాలా ఇబ్బందుల పాలవుతూ వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయని అదేవిధంగా ఈ మత్తు పానీయాలతో చాలామంది ఆరోగ్యం ఖరాబై చనిపోతున్నారని తెలియజేశారు.ఈ అంబర్, గుట్కా,గంజాయి ఇలాంటి మత్తు పానీయాలను వాడకుండా నిరోధించడమే మంచి మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తుంగతుర్తి తాసిల్దార్ పలు మండలాల ఎస్ఐలు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయునీలు ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలు,ప్రైవేటు పాఠశాల యాజమాన్యం పలువురు రాజకీయ నాయకులు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# ఫస్ట్ తారీకు జీతాలు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం..

## రెండు నెలలు కావస్తున్న అందని జీతాలు..!

## పల్లెదవవాఖానా వైద్యాధికారి తెలంగాణ ఎన్ హెచ్ యం ఎంప్లాయిస్ జెఏసి వ్యవస్థపాక అధ్యక్షులు డాక్టర్ కరుణాకర్

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



ఫస్ట్ తారీకు జీతాలు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలలు కావస్తున్న జీతాలు ఇవ్వటం లేదని పల్లెదవవాఖానా వైద్యాధికారి తెలంగాణ ఎన్ హెచ్ యం ఎంప్లాయిస్ జెఏసి వ్యవస్థపాక అధ్యక్షులు డాక్టర్ కరుణాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ క్రింద పనిచేస్తున్న ఉద్యోగులకు ఇబ్బంది తప్పట్లేదు. 15 నుండి 20 సంవత్సరాల నుంచి చాలీచాలని జీతాలతో ఉద్యోగాలు చేస్తున్న వారికి కనీసం 5% ఇంక్రిమెంట్ లేకుండా, పదోన్నతి కల్పించకుండా, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కల్పించకుండా కనీసం సమయానికి జీతాలు అందని పరిస్థితి. ఒక రెగ్యులర్ ఉద్యోగి చేసే పనులన్నీ కాంట్రాక్టు ఉద్యోగి చేస్తున్నాడు. వారితోపాటు ఉద్యోగ భద్రత లేదు, ఆరోగ్య భద్రత లేదు, క్యాజువల్ లీవ్స్ లేవు, ఇంక్రిమెంట్ లేదు కాని సమానంగా పని మాత్రం చేయాలి. కాంట్రాక్టు ఉద్యోగుల పట్ల చిన్న చూపు చూస్తున్నారు. జీతాల మీద ఆధారపడి పని చేస్తున్న వారికీ చాలా ఇబ్బంది, లోన్స్ కి EMI కట్టే వారికి సి బిల్ స్కోర్ పడిపోయి భవిష్యత్‌లో లోన్స్ రాని పరిస్థితి మా బాధలు ఎవరికి చెప్పుకోవాలి, పిల్లల్ని స్కూల్స్ కి పంపియాల్సిన సమయంలో జీతాలు రాకపోవడం అడ్మిషన్స్ కి డబ్బులు లేకపోవడం చాలా బాధాకరం. జులై మొదటి తారీకు అయినా రెండు నెలల జీతాలు ఇచ్చి ఇంట్లో మా పరువు కాపాడు తారని అలాగే మా ఉద్యగాలను క్రమబధీకరణ చేసి మమ్మల్ని ఆదుకోవాలని ఈ గవర్నమెంట్ కి మా విన్నపం. లేని యెడల వచ్చే నెల నుండి నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# కార్పొరేట్ జిఎం నారాయణ రావు సేవలు మరువలేనివి




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణిలో కార్పొరేట్ ఆర్ అండ్ డి జనరల్ మేనేజర్ గా నారాయణ రావు సింగరేణికి అందించిన సేవలు మరువలేనివని ఏరియా జిఎం జి దేవేందర్ కొనియాడారు. జూన్ 31న పదవీ విరమణ పొందబోతున్న కార్పొరేట్ సివిల్ జిఎం నారాయణ రావు గురువారం ఏరియాలో పర్యటించగా, ఏరియా జిఎం కార్యాలయంలో ఆయనను ఏరియా జిఎం జి దేవేందర్, జిఎం కార్యాలయ హెచ్వోడీలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమని తెలిపారు. పదవి విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవనం కొనసాగించాలని ఆకాంక్షించారు. సింగరేణిలోని అన్ని ఏరియాలలో చాలా అనుభవం కలిగిన వ్యక్తి నారాయణ రావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఐఈడి ఎస్ఈ కే కిరణ్ కుమార్, డిజిఎం ఎఫ్ అండ్ ఏ ఆర్వీఎస్ఆర్కె ప్రసాద్, పర్చేస్ అధికారి బాబు, ఫారెస్ట్ అధికారి రమణారెడ్డి, ఏరియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న అధికారికి ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి ఏరియాలో ఫారెస్ట్ మేనేజర్ గా విధులు నిర్వహించి, ఏరియా నుండి బదిలీపై కొత్తగూడం ఏరియా కు వెళుతున్న ఆర్ రమణారెడ్డి ని ఏరియా జిఎం జి దేవేందర్, ఏరియా ఉన్నత అధికారులు ఘనంగా సన్మానించారు. గురువారం ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రమణారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క అధికారి ఉన్న స్థలం నుండి వేరొక స్థలానికి బదిలీపై వెళ్లడం అనివార్యమన్నారు. ఈసందర్భంగా ఫారెస్ట్ మేనేజర్ గా రమణారెడ్డి ఏరియాలో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్ ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, వివిధ విభాగాల హెచ్వోడీ లు పాల్గొన్నారు.

# ఆదర్శ కమ్యునిస్టు పెరిక ప్రభాకర్

## సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు భాగం హేమంతరావు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని




బ్రతికినంతకాలం ఎత్తిన ఎర్రజెండా చేతపట్టిన పెరిక ప్రభాకర్ ఆదర్శ కమ్యునిస్టు గా బ్రతికాడని సీపీఐ జాతియ సమితి సభ్యులుభాగం హేమంతరావు అన్నారు.నేరడ గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు పెరిక ప్రభాకర్ సంస్మరణ సభ గురువారం శాఖ కార్యాదర్శి షేక్ దస్తగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో భాగం హేమంతరావు మాట్లాడుతూ నేరడ అభివృద్ధిలో ప్రభాకర్ పాత్ర ఎనలేనిదన్నారు. నిత్యం ప్రజాసమస్యలే ఎజెండాగా పనిచేసేవాడన్నారు.ఈ ప్రాంతంలో కమునిస్టు ఉద్యమం బలపడటానికి ప్రభాకర్ పాత్ర ఎనలేనిదన్నారు.దూసరి కుటుంబానికి ప్రధాన అనుచరుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి చురుగ్గా తీసుకెళ్ళేవాడన్నారు.పార్టీ గ్రామశాఖ కార్యదర్శిగా, మండలకార్యవర్గ సభ్యులుగా. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడిగా, జనేసేవాదళ్ సభ్యుడిగా పార్టీ ఎదుగుదలకు చేసిన కృషి మరువలేనిదన్నారు. ప్రభాకర్ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. అంతకు ముందు ప్రభాకర్ స్మారక సూపాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి , కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, తాటి వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు పావులూరి మల్లిఖార్జునరావు, పగిడిపల్లి ఏసు, దూసరి శ్రీరాములు పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, నాయకులు కొల్లి సీతయ్య, అబ్బూరి మహేష్, కొల్లి రవి, వేముల జానకిరామయ్య, అవులూరి రామిరెడ్డి, నీరుడు గోవిందరావు, ఆవుల పుల్లారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్, మంకెన నాగేశ్వరరావు, చెవుల తిరుపతి రావు సీపీఎం మండల కార్యదర్శి రాచబంటి రాము, గ్రామ శాఖ సభ్యులు మట్టా రవి, గోగుల ఆది, బాబి, శంకర్ రావు, గునుగుంట్ల వెంకన్న, గోగుల వెంకన్న, వెంకటేష్, రాగం లింగబాబు, బత్తుల రాధాకృష్ణ, గోగుల వెంకట్రావు, నాగరాజు సుమన్ టివి భక్తీ లైఫ్ స్టైల్ సిఈవో దూసరి నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## చిన్న గూడూరు ఎస్ఐ ప్రవీణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని చిన్న గూడూరు సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ప్రపంచ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం చిన్నగూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి ఎస్సై అవగాహన కల్పిస్తూ పోస్టర్ ను ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు పొగాకు, గంజాయి, హెరాయిన్, కొకైన్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని మాదవ ద్రవ్యాల వాడకంతో మానసిక, శారీరక అనారోగ్య సమస్యలు తలెత్తి ప్రాణహాని జరిగే అవకాశముందన్నారు. వీటి వినియోగం వల్ల ఉజ్వల భవిష్య త్ చిన్నాభిన్నం కావడంతో పాటు సమాజంలో అభాసుపాలు అవుతారని వివరించారు.మత్తుపదార్థాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత అని, ఎవరైనా మత్తు పదార్థాలు వాడితే 100,1908 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రహమాన్,ఉపాధ్యాయులు సతీష్ రెడ్డి, జక్కి నాగేష్, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



టైమ్స్ ఆఫ్ వార్త
since: 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# అర్హత గల ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ ఫలాలు అందించాలి



### రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి, ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

అర్హత గల ప్రతి లబ్దిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి, ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా స్థాయి సమావేశంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పార్లమెంట్ సభ్యులు నగేష్, మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే, రాజర్షి షా, అభిలాష అభినవ్, శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఉమ్మడి జిల్లా శాసనసభ్యులు కోవ లక్ష్మి, గడ్డం వినోద్, పాయల్ శంకర్, మహేశ్వర్ రెడ్డి, వెడ్మ బొజ్జు పటేల్, అనిల్ జాదవ్, రామారావు పటేల్, హరీష్ రావు లతో కలిసి జిల్లా అధికారులతో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి, ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలని, అర్హత గల ప్రతి లబ్దిదారుడికి అందించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలను అమలు చేసే బాధ్యత అధికారులదేనని, ఎలాంటి జాప్యం లేకుండా పథకాలు అమలు చేయడంలో సమన్వయంతో పని చేయాలని, గ్రామసభలలో సేకరించిన లబ్దిదారుల వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. రాష్ట్రంలో నెలకొన్న భూసమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో అధికారులు బాధ్యతగా విధులు నిర్వహిస్తూ, నిర్ణీత సమయంలోగా పథకాలను అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం రైతుభరోసా పథకం ద్వారా 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను అర్హత గల రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, వానాకాలం పంట సాగుకు పెట్టుబడి సాయం అందించిందని తెలిపారు. రుణమాఫీ పథకం ద్వారా 2 లక్షల రూపాయల లోపు రుణం గల రైతులకు 21 వేలకోట్ల రూపాయలు మాఫీ చేసిందని, ప్రతి గ్రామాన్ని జిల్లా కేంద్రానికి అనుసంధానించేలా రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి లబ్దిదారుడికి అందించే విధంగా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు. రాష్ట్ర కార్మిక, ఉపాధి, భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, జిల్లాను అభివృద్ధి బాటలో నడిపించేందుకు అధికార యంత్రాంగం సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని, అధికారులు నిబద్ధతతో వ్యవహరించాలన్నారు. గృహజ్యోతి పథకంలో అర్హులైన లబ్దిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచడంతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చేపట్టిన చర్యలలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు త్రాగునీరు, విద్యుత్ ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు అందించడంతో పాటు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని, ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### టి యు సి ఐ రాష్ట్ర నాయకులు రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి/సదాశివనగర్




గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్నటువంటి గ్రామ పంచాయతీ వర్కర్ల జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ వర్కర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టి యు సి ఐ రాష్ట్ర నాయకులు ఆర్ రమేష్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ వర్కర్ల జీవో నెంబర్ 60 ప్రకారం జీతాలు పెంచి పెండింగ్ వేతనాలు ఇవ్వాలని గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల జీతాలు ఇవ్వాలని జీవో నెంబర్ 51 రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి 12,769 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్నరు కానీ ప్రభుత్వం దగ్గర నమోదైనది 5400 మంది నమోదు కాని సుమారు 13 వేల మంది ఉన్నారు వారి సమస్యలపై సమగ్రంగా చర్చించి భవిష్యత్తు ఆందోళనలకు దారి తీయకుండా ఉండాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం 15600, 19500, 2250 చొప్పున మూడు కేటగిరీలుగా జీతాలు పెంచాలని 51వ జీవోలు రద్దు చేయాలని రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలలో కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల అకౌంట్లో జీతాలు వేయాలని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఇన్సూరెన్స్ గ్రాటివిటీ డ్యూటీ చట్టాలు అమలు చేయాలని కార్మికుల సంఖ్యను పెంచాలని మురికి పనులు చేస్తున్న వర్కర్లకు ప్రతినెల శానిటేషన్ వస్తువులు ఇవ్వాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని జిల్లా పంచాయతీరాజ్ శాఖని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జయ ప్రకాష్, గ్రామపంచాయతీ వర్కర్లు కే. రాజు, కే.రమేష్, ఆర్. నరసింహులు, సిహెచ్. గంగరాజు, పి.రాజు, శ్యామల, రాజు,లింగం తదితరులు పాల్గొన్నారు

## సంస్థాన్ నారాయణపురంలో మెడికల్ ఆఫీసర్ సంతకాలు స్టాంపులు ఫోర్జరీ..

### స్పందించిన జిల్లా కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం మెడికల్ ఆఫీసర్ సంతకాల ఫోర్జర్ విషయంలో ఎంక్వయిరీ చేసిన ఆర్డీవో శేఖర్ రెడ్డి, ప్రస్తుతం 20 కల్యాణ లక్ష్మి దరఖాస్తుల్లో ఫోర్జరీ జరిగినట్టు గుర్తించిన ఆర్డిఓ,పోలీస్ కేస్ నమోదు చేసిన మండల మెడికల్ ఆఫీసర్ రవిన, తాసిల్దార్ శ్రీనివాస్ నకిలీ స్టాంపులు, అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపిన ఆర్డీవో శేఖర్ రెడ్డి

## ఈటెల రాజేందర్‌ను కలిసిన బిజెపి నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేంద్రని మర్యాదపూర్వకంగా కలిసిన కొండా గోపి , సత్తెనపల్లి గోపి ,పులి ప్రవీణ్, సత్యనారాయ, గోదామంగయ్య, అనగానే రామారావు , కొరిపల్లి శీను , దేశాన్ని గోపాలరావు , ఉమ్మినేని లక్ష్మయ్య, చాట్ల వందనం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాకర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియపరచిన ఎమ్మార్పీఎస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలం నేరేడు గ్రామంలో పెరిక ప్రభాకర్ దశదిన కర్మకు వెళ్లి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియపరచిన చింతకాని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు .ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీంద్ర మాదిగ,మండల అధ్యక్షుడు చిర్రా ఉపేంద్ర మాదిగ,చాట్ల రాజేష్ మాదిగ , వేర్పుల హరికృష్ణ మాదిగ , కుక్కల దిలీప్ మాదిగ,నకరికంటీ ఉపేందర్, నాగేశ్వరరావు, శివ, తదితరులు పాల్గొనడం జరిగింది.

# చేనేత రుణాల మాఫీ డాక్యుమెంట్ల పరిశీలన

### డాక్యుమెంట్ల పరిశీలిస్తున్న భువనగిరి జిల్లా ఎడి శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన చేనేత కార్మికుల రుణమాఫీ పథకానికి అనుగుణంగా, యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత జౌళి శాఖ అధికారులు బుధవారం ఒక ముఖ్యమైన అడుగు వేశారు. జిల్లా అధికారి (ఎడీ) శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణపురంలో రుణ గ్రహీతల డాక్యుమెంట్లను గమనికతో పరిశీలించడం జరిగింది. చేనేత కార్మికులకు ఆర్థిక ఊరట కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఈ రుణమాఫీ పథకం, ప్రామాణిక డాక్యుమెంట్ల ఆధారంగా త్వరితగతిన అమలు చేయాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్‌ల ప్రతినిధులు హాజరై, రుణాల వివరాలు, లెజర్లు, సాన్క్షన్ డాక్యుమెంట్లు మొదలైన అంశాలను అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ఏడీఓ బాల మోహన్ రెడ్డి, రాపోలు రమాకాంత్, సంస్థాన్ నారాయణపురం చేనేత సహకార సంఘం ప్రొడక్షన్ ఇంచార్జ్ గుర్రం సత్యనారాయణ, ఇతర అధికారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## అంబటిని కలిసిన కరుణాకర్, రణధీర్

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ఖమ్మం జిల్లా చింతకాని మండలం పరిధిలోని నర్సింపురం గ్రామానికి చెందిన నేటి గదర్ న్యూస్ రిపోర్టర్ గా ఎంపికైన గొర్రె ముచ్చు కరుణాకర్, రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సోషల్ మీడియా కన్వీనర్ , వేటు న్యూస్ రిపోర్టర్ వంగూరి రణధీర్ గురువారం నాగలవంచ గ్రామ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్యను మర్యాద పూర్వకంగా కలిసి క్యాలెండర్‌ను బహుకరించారు. నేటి గదర్ న్యూస్ జర్నలిస్టుగా చింతకాని మండలం జి. కరుణాకర్ ఎంపికైన సందర్భంగా రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య మాట్లాడుతూ సమాజాన్ని అభివృద్ధి పరచడంలో జర్నలిస్టుల యెక్క పాత్ర ఎంతో కీలకమని జర్నలిస్టు తమ బాధ్యతను నిర్వర్తించడంలో ముఖ్యమైన ప్రధానమైన పాత్ర పోషించాలని. పత్రిక మీడియా రంగంలో చురుకుగా పాల్గొనీ ప్రజాస్వామ్య సౌధానికి మూల స్తంభం లాంటిదని. గ్రామాలలో ,మండలాలలో ప్రతి ప్రజా సమస్యపై నూతన అంశాలను వెలికి తీసి నిర్భయంగా నిస్పృహాంగ గళం విప్పి కలంతో సమాధానం ఇవ్వాలి అప్పుడే జర్నలిస్టుగా సమా జం పట్ల మంచి గుర్తింపు ఉంటుంది.ప్రజలకు ప్రభుత్వాల సమస్యల పట్ల వారధిగా అనుసంధానంగా మెలగాలి న్యాయ అన్యాయాల పై ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలి ప్రజా సమస్యలపై నిరంతరం శ్రమిస్తూ అదునాతన వార్తలతో వెలుగులు తీసుకురావాలని నేటి గదర్ న్యూస్ రిపోర్టర్‌గా బాధ్యతాయుతంగా మెలిగి జర్నలిస్టుగా మంచి గుర్తింపు తీసుకురావాలని తెలియజేశారు. కార్యక్రమంలో చింతకాని మండలం నేటి గదర్ న్యూస్ రిపోర్టర్ ఎంపికైన గొర్రె ముచ్చు కరుణాకర్ కు అభినందనలు తెలియజేశారు. వారి తో పాటు రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సోషల్ మీడియా కన్వీనర్ వే టు న్యూస్ రిపోర్టర్ వంగూరి రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



124 డివిజన్ ఆల్విన్ కాలనీ సాయి నగర్ లోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయాన్ని సందర్శించి బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సురభి రమేష్ రావు, సుబ్బారెడ్డి, పవన్ కుమార్ చర్యులు మాధవ రెడ్డి, సాయి గౌడ్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా 10వ సారి రక్తదానం..

### పారా మిలిటరీ జవాన్ టప్ప హరీష్



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



బిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన టప్ప హరీష్ తన పుట్టినరోజు సందర్భంగా పదవ సారి రక్తదానం చేశారు. బీహార్ రాష్ట్రంలో పారా మిలిటరీ విభాగంలో సిఐఎస్ఎఫ్ జవాన్‌గా28 సంవత్సరాలు పూర్తి చేసుకుని 29వ సంవత్సరానికి అడుగు పెట్టిన సం దర్భంగా యూనిట్లో రక్తదానం చేసి అత్యవసర పరిస్థితులో కూడా తాము రక్తం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాని ఆయన తెలిపారు. గతంలో కూడా ఎన్నో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఒకపక్కన విధులు నిర్వహిస్తూ బీహార్ రాష్ట్రంలో సిఐఎస్ ఎఫ్ జవాన్ గా విధులు నిర్వహించడం చాలా గర్వకారణం అని వారి కుటుంబ సభ్యులుగ్రామస్తులు అభినందించారు.

## పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

పాఠశాల తరగతి గదులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గాంధారి మండల విద్యాధికారి శ్రీహరి అన్నారు . గురువారం మండల కేంద్రంలో గల స్థానిక బాలికల ప్రాథమిక పాఠశాలను ప్రార్థన సమయానికి సందర్శించారు . ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ...వర్షాకాలంలో పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలను తెలియజేశారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులకు అకాడమిక్ కి సంబంధించిన పలు సూచనలు చేశారు. సర్వీస్ పర్సన్ కు పాఠశాల తరగతి గదులను, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో సూచనలు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తో పాటు సీ ఆర్ పి రాజు, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (27-06-2025)m_times of varha main (13-2).qxd 6/27/2025 6:23 AM Page 7



# నియోజకవర్గం అభివృద్ధికి నిధులు ఇవ్వండి..

### జెడ్సిని కలసి వినతి ఎమ్మెల్యే కృష్ణా రావు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కలిసి నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించడానికి నిధులు కావాలని వినతి పత్రాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గం లో సమస్యలపై పరిష్కారమే ధ్యేయంగా స్థానిక కార్పొరేటర్లు తో కలిసి గత నెల రోజులుగా నియోజకవర్గం లోని అన్ని డివిజన్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్లతో కలిసి పాద యాత్ర చేశారు..దానిలో ప్రధానంగా కాలనీలలోని సమస్యలను.. మంచినీటి సమస్యలను స్థానికులను అసోసియేషన్ సభ్యులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. నియోజక వర్గంలోని ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ప్రతి డివిజన్లో రోడ్ల, డ్రైనేజీ సమస్యలు మంచినీటి సమస్యలు ఉన్నాయని వాటిని సత్వరమే పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వినతి పత్రం అందచేశారు. కూకట్‌పల్లి సర్కిల్ రూ.1059 .30 లక్షల నిధులు మూసా పేట్ సర్కిల్ రూ.3490. 50 లక్షల నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని జోనల్ కమిషనర్ ను కోరారు.

# బాధితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి..

### టిపిసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గం అనేక డివిజన్ ప్రజలు అనారోగ్యం కారణంగా చికిత్స పొందిన అనంతరం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కార్యాలయాన్ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, వారికి మంజూరైన రూ.3,58,000/- చెక్కులను నియోజకవర్గ నాయకులతో కలిసి బాధితురాలికి అందజేసిన టిపిసీసీ ప్రధాన కార్యదర్శి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,నియోజకవర్గ నాయకులు వీరేందర్ గౌడ్,మన్నేపల్లి సాంబశివరావు, శేఖర్ ముదిరాజ్, ఏకాంత్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు శరేణుక, బాష్పక యాదగిరి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు కల్పన గౌడ్,,రాజేష్,విక్రమ్ చారి,రాంచందర్ గౌడ్,యలమంచి ఉదయ్ కిరణ్,రవి కుమార్ గౌడ్,సుధాకర్,లింగం,వెంకట్ రెడ్డి,వెంకన్న, తిరుపతి, నవీన్, శంకర్, వాసు, మధు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు తదితరలు పాల్గొన్నారు.

# 7న ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

### కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రుసేగం భూమయ్య మాదిగ


టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ నియోజకవర్గం .డోంగ్లి మండల కేంద్రంలోజులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరపాలి అనికామారెడ్డి జిల్లా అధ్యక్షులు రూసేగం భూమయ్య మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూదాదాపు 30 సంవత్సరాల నుండి ఎస్సీ వర్గీకరణ సాధన, మాదిగల సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ఏర్పాటు అయినా ఎమ్మార్పీఎస్ ఎస్సి ఏబిసిడి వర్గీకరణ కోసం అలుపెరుగనిపోరాటం చేసి, దేశం దద్దరిల్లెల అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి,చివరకు ఆత్మ బలిదానాలు చేసుకొని,అనుకున్న లక్ష్యాన్ని సుప్రీం కోర్ట్ ఆర్డినేన్స్ ప్రకారం, రాష్ట్రాల పరిధిలో ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చు అని తీర్పు ఇచ్చిన వెంటనే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , అసెంబ్లీ లో ప్రకటన చెయ్యడం, ఆతరువాత వర్గీకరణ బిల్లు అసెంబ్లీ లో ప్రవేశ పెట్టి ఆమోదం తెలపడంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు ఎస్సీ వర్గీకరణ కోసం ప్రత్యేక చొరవ తీసుకుని కృషి చేశారు . పథకాలు ఎన్నో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారు.ఈ శుభ సందర్భంగా ఎమ్మార్పీఎస్సంవత్సరం31వఆవిర్భావ దినోత్సవ వేడుకల ను గ్రామ గ్రామాన ఘనంగానిర్వహించాలి .కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రుశేగం భూమయ్య మాదిగ నాయకత్వం లో జిల్లా లోని మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజల చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణ సాధ్యమైంది. ఎమ్మార్పీఎస్ , జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవ పండుగనుఘనంగానిర్వహించాలిఈ కార్య క్రమంలో మండల గౌరవ అధ్యక్షులు మారుతి, ఉప అధ్యక్షులు నర్సింగ్ , సలహాదారులు హన్మంతు, కిషన్, జ్ఞానేశ్వర్, చందు, నగేష్ ,ఏక్ నాథ్, ఎమ్మార్పీఎస్ ,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# లాభానా సమాజ నాయకులు మంత్రి జూపల్లి కృష్ణారావుతో సమావేశం

### లాభానా సమాజ్ ప్రెసిడెంట్ తాన్ సింగ్ నాయక్..



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గజేందర్ నివాసంలో, లబనా సమాజ నాయకులు రాష్ట్ర ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో సమావేశమయ్యారని లాభానా సమాజ్ ప్రెసిడెంట్ తాన్ సింగ్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూపల్లి కృష్ణారావు (రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి) కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో తాన్ సింగ్ నాయక్ (లబనా సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు), గజేందర్ (బోథ్ కాంగ్రెస్ ఇంచార్జి),నారాయణసింగ్ (మాజీ ఏఎంసీ చైర్మన్, బోథ్), తీత్రే నారాయణ (మాజీ ఏఎంసీ చైర్మన్, బోథ్), ఇతర లబనా నాయకులు కలిసి మంత్రి దృష్టికి తీసుకువచ్చినము అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తాన్ సింగ్ నాయక్ మాట్లాడుతూ.. ఈ సమావేశంలో, లబనా సమాజ్ వర్గాలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను నాయకులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వారు ప్రధానంగా మూడు కీలకమైన డిమాండ్లను వినిపించారు. సాగు భూమి పట్టాలు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మరియు సంగారెడ్డి జిల్లాల్లో లబనా ప్రజలు ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు వెంటనే పట్టాలు మంజూరు చేయాలని కోరారు. లబనా బోర్డు/కార్పొరేషన్: లబనా కమ్యూనిటీ యొక్క సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి ఒక ప్రత్యేక బోర్డు లేదా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఎస్టీ రిజర్వేషన్: కేంద్ర ప్రభుత్వ స్థాయిలో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న లబనా కమ్యూనిటీకి ఎస్టీ (షెడ్యూల్డ్ తెగ) రిజర్వేషన్ కల్పించే అంశాన్ని త్వరితగతిన పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.లబనా సమాజం ఎదుర్కొంటున్న ఈ సమస్యలను పరిష్కరించి, వారికి రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలని నాయకులు మంత్రిని కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు తాన్ సింగ్ నాయక్ తెలిపారు.

# సిసి కెమెరాలు ఏర్పాటు అభినందనీయం

### పెద్ద గుజ్జుల్ తాండలో సీసీ కెమెరాలు ఏర్పాటు

### ప్రారంభించిన డి.ఎస్.పి శ్రీనివాసరావు

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండలంలోని పెద్ద గుజ్జుల్ తాండ గ్రామపంచాయతీ ప్రజలంతా ఏకమై చందాల రూపంలో 10 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్సై ఆంజనేయులు తెలిపారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి గురువారం ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ తండాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు.సీసీ కెమెరాలు గ్రామ భద్రతకు చాలా ఉపయోగంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, గాంధారి ఎస్ఐ ఆంజనేయులు, గ్రామస్తులు వసంత్,హేమ్ సింగ్, దేవి సింగ్, సవాయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాథోడ్ సురేందర్‌కు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన రాథోడ్ సురేందర్ ను గురువారం సదాశివనగర్ మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, సదాశివ నగర్ సింగల్ విండో చైర్మన్ కమలాకర్ రావులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.



# నాగుల్ గావ్ పంచాయతీ పైన విచారణ వేగవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ఆధ్వర్యంలో గత సంవత్సరం నిర్వహించిన రికార్డుల తనిఖీల్లో బాగంగా పూర్తి రిపోర్ట్ తయారు చేసి డిసెంబర్ నెలలో 11వ తారీఖు న కలెక్టర్ కి సబ్మిట్ చేయడం జరిగింది. పూర్తి సాక్ష్యాలతో రిపోర్ట్ తయారు, ఫిర్యాదు చేసి, దాదాపు 5 నెలలు గడుస్తున్నా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, అలాగే ఈ ఫిర్యాదు పైన విచారణ నత్త నడకన సాగడంతో కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సౌత్ జోన్ ఇంచార్జ్ కరీముద్దీన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున సభ్యులు అందరూ కలిసి కలెక్టర్ ని కలవడం జరిగింది. వీలైనంత మటుకు ఇట్టి ఫిర్యాదు విషయంలో తొందరగా విచారణ చేపట్టి లోపాలను సరిదిద్దాలని కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ సభ్యులు కోరారు. కలెక్టర్ తో సహా జిల్లా పంచాయతీ అధికారి ని కలిసి ఇట్టి విషయంలో త్వరగా విచారణ చేపట్టాలని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ కామారెడ్డి శాఖ వారు కోరారు.కరీమోద్దీన్ మాట్లాడుతూ అన్ని సాక్ష్యలతో ఫిర్యాదు చేసి దాదాపు 6 నెలలు కావస్తున్న ఇంకా విచారణ దశలో ఉంది అని డి యల్ పి ఓ చెప్పడం పట్ల అసహనం వ్యక్తం చేసారు. ప్రజల కోసం పోరాడే స్వచ్ఛంద సంస్థ అన్ని సాక్ష్యలతో ఫిర్యాదు చేసిన ఇంతలా ఆలస్యం అవుతే సామాన్య జనాల పరిస్థితి ఎలా అని మీడియా ముఖంగా తెలియజేసారు. దేశానికి గ్రామలే పట్టుకొమ్మలు కానీ గ్రామ స్థాయిలోనే ఎక్కువగా అవినీతి జరుగుతుంది అని అక్కడే అవినీతిని కట్టడి చేస్తే అభివృద్ధి తొందరగా అవుతుంది అని అభిప్రాయం వ్యక్తం చేసారు. ఇట్టి ఫిర్యాదు విషయంలో ఆలస్యం చేస్తే పంచాయతీ రాజ్ కమీషనర్ కి, పంచాయతీ రాజ్ మంత్రి వర్యులకి త్వరలోనే పిర్యాదు చేస్తాం అని మీడియా ముఖంగా తెలియ జేశారు.అలాగే కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ సంస్థ అధ్యర్యంలో ఎన్నో రకాల కార్యక్రమాలు చేసాం అని అలాగే ముందుకు సాగుతాం అని మా సంస్థ ద్వారా పోరాటం చేయడానికి పెద్ద ఎత్తున సభ్యులు వస్తున్నారని కొత్తగా వచ్చిన సభ్యులకి ఐడి కార్డులను అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో సౌత్ జోన్ ఇంచార్జ్ కరీముద్దీన్ , జిల్లా ఇన్చార్జ్ శ్రావణ్ కుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ భాస్కరరావు, సిసిఆర్ సభ్యులు వసంత్ జాదవ్, రామకృష్ణ, సాయన్న, రాజు, బాలరాజు, పాల్గొనడం, జరిగింది.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

### తహసీల్దార్ రేణుక చౌహాన్

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను తహసీల్దార్ రేణుక చౌహాన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 21 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఇంటికి వెళ్లి అందజేసినట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేస్తుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు, లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌ను వెంటనే మూసివేయాలి

### భారతీయ విద్యార్థి మోర్చా డిమాండ్..

### అనుమతి లేని పాఠశాలలో విద్యార్థులను చేర్పించకండి..




టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

పిట్లం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాల ను వెంటనే మూసివేయాలని మండల విద్యా శాఖ అధికారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆర్బాస్ ఖాన్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా తోక పేరుతో పాఠశాలకు అనుమతి ఇవ్వదు అని ప్రభుత్వం చెపుతున్న ఇష్టానుసారంగా అనుమతులు తెచ్చుకుంటున్నారు. పిట్లం లో ఏర్పాటు చేసిన ఢిల్లీ పబ్లిక్ పాఠశాల కూడా పబ్లిక్ తోక పేరుతో విద్యార్థులను వారి తల్లిదండ్రులు మోసం చేస్తున్నారు. గవర్నింగ్ బాడీ ఏర్పాటు చేయకుండానే ఇష్టానుసారంగా ఫీజులు, పుస్తకాలు, టై, బెల్టు తో వ్యాపారం చేస్తున్నారు.విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఫీజులు వసూలు చేస్తున్నారు. సరైన అర్హత లేని వారి తో విద్యా బోధన చెపిస్తున్నారు. విద్యార్థులకు ఆడుకోవడానికి సరైన ఆట స్థలం లేదు అన్నారు. వెంటనే ఈ పాఠశాల ఓపినింగ్ పరిమిషన్ ని రద్దు చేయాలని మూసివేయాలని అన్నారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆదోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిట్లం ఇంచార్జి శేఖర్, ప్రసన్న, శివ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ విద్యాకోసం ఎల్లపుడు ఉద్యమం

### ఏఐఎస్‌బి జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా : విద్యార్థుల శాస్త్రీయ విద్యాకోసం ఎల్లపుడు ఉద్యమం చేస్తామని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులనూ విద్యార్థులు గమని ంచాలని, శాస్త్రీయ విద్యాను సక్రమంగా అందిచడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఆయన అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో కానీ సంక్షేమ హాస్టలల్లో కానీ కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పటించుకోవడం లేదని పేద మధ్య తరగతి వర్గాల విద్యార్థులకూ విద్యాను దూరం చేయాలనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహారిస్తుందని ఆయన పేర్కొన్నారు.విద్యార్థుల సమస్యలపై ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఎల్లపుడు అలుపెరగని పోరాటాలు చేస్తుందన్నారు.

TIMES OF VARTHA (27-06-2025)m_times of varha main (13-2).qxd 6/27/2025 6:23 AM Page 8

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## రాష్ట్ర మున్నూరు కాపు సంఘం మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోతుల రాజేందర్

### శుభాకాంక్షలు తెలిపిన పిఏసి చైర్మన్ గాంధీ

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు (పటేల్) సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోతుల రాజేందర్ నియమితులైన సందర్భంగా గురువారం ఉదయం శేర్లింగం పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని కుల బాంధవులతో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చింతపంటి భూమయ్య, తెల్ల హరికృష్ణ, నాయుడు, శ్రీనివాస్, సత్యనారాయణ, చాట్ల రవి, అల్లం మహేష్, నిర్మల్, రాకేష్ శ్రీనివాస్, సతీష్, ప్రవీణ్, కుమార్, శేఖర్, సుప్రీత్, వంశీ, యశ్వంత్ తదితరులు వారితోపాట పాల్గొన్నారు, ఈ సందర్భంగా పోతుల రాజేందర్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య కి కృతజ్ఞతలు తెలియజేస్తూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో మున్నూరు కాపు సంఘ అభివృద్ధికి, సంఘ ఐక్యతకు పాటుపడడానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

## బోనాల వేడుక షురూ

మొదటి పేజీ తరువాయి)..

జంట నగరాల్లో నిర్వహించే బోనాల నిర్వహణకు రూ.20 కోట్లు సీఎం రేవంత్‌రెడ్డి ముందుగానే విడుదల చేశారని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గోల్కొండ బోనాలకు ఎంతో ప్రాముఖ్యత, చరిత్ర ఉందన్నారు. జంట నగరాల్లో దారులన్నీ గోల్కొండ వైపే ఉన్నాయనీ, ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారని అన్నారు. అలాగే ప్రజలకు పోలీసులు, అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గతం కంటే మెరుగ్గా అన్ని ఏర్పాట్లూ చేసిందన్నారు. బోనాల నిర్వహణకు రూ.20 కోట్లు ఇచ్చిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. ఆషాఢ మాసంలో సంప్రదాయ రీతిలో గోల్కొండ జగదాంబ అమ్మవారికి తొలి బోనం సమర్పి ంచడం.. అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రభుత్వం ఈ బోనాల నిర్వహణకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. నెలరోజుల పాటు జరిగే బోనాల ఉత్సవాల్లో ఎక్కడా ఎలాంటి సంఘటనలూ జరగకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మెన్ నిరంజన్, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ వెంకట్రావు, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, మాజీ ఎంపీ హనుమంతరావు, ఆలయ కమిటీ చైర్మెన్

# మత్తు జోలికెళ్తే..వెన్నులో వణుకు పుట్టాలి




మొదటి పేజీ తరువాయి)..

అన్నారు. యువతను అభివృద్ధి పథం వైపు నడిపించేందుకు స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చామనీ, 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క బంగారు పతకం రాకపోవటం గురించి ఆలోచించి, ప్రపంచం మెచ్చేలా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. పివి.సింధూ, నిఖత్ జరీనా, దీప్తి మొదలగు క్రీడాకారులకు ప్రభుత్వం ఉన్నత స్థాయి ఉ ద్యోగాలిచ్చి గౌరవించిందనీ, యువతకు సాంకేతిక నైపుణ్యం అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామన్నారు. క్రీడలతో పాటు రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు 2040 విజన్ డాక్యుమెంట్ రూపొందించామనీ, పదేండ్లలో ఒక ట్రిలియన్, 20 ఏండ్లలో 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యంగా పని చేస్తున్నామని వివరించారు. చాక్లెట్లు, ఐస్‌క్రీముల్లో గంజాయి, డ్రగ్స్ కలిపి విక్రయిస్తున్నారని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్, గంజాయి నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గంజాయి పంట, సరఫరా, విక్రయంపై ఈగల్ టీమ్ ప్రత్యేక నిఘా పెడుతుందన్నారు. సినీ హీరోలు రామ్‌చరణ్‌తేజ, విజరు దేవరకొండ, పుల్లెల గోపిచంద్ లాంటి వారు ప్రభుత్వం చేపట్టిన డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం తమ వంతు ప్రయత్నం చేస్తున్నారని అభినందించారు. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకున్నా పట్టుదల, కఠోర శ్రమతోనే సినీ రంగంలో లెజెండరీగా చిరంజీవి గుర్తింపు పొందారని గుర్తు చేశారు. ఆయన ఏ రోజూ వ్యసనాలకు బానిస కాలేదని అన్నారు. సినిమాల్లో పోషించిన పాత్రలు పాజిటివ్‌గా ఉన్నా, నెగెటివ్‌గా ఉన్నా వారి నిజజీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని సీఎం యువతకు పిలుపునిచ్చారు. అంతకు ముందు డ్రగ్స్ మహమ్మారి వల్ల జరిగే అనర్థాలపై సురేశ్‌పాణి రూపొందించి షార్ట్ ఫిల్మ్‌తో పాటు నల్లగొండ గద్దర్ పాడిన పాటను ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి అవిష్కరించారు. హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, 'దేశాన్ని నాశనం చేయాలంటే యుద్ధం అవసరం లేదు. యువతకు డ్రగ్స్ అలవాటు చేస్తే చాలు. డ్రగ్స్ మన జీవితాల్ని నాశనం చేస్తాయి. వీటికి దూరంగా మనమంతా ఆరోగ్యంగా ఉండాలి. వ్యాయామం చేయాలి' అని అన్నారు. 'గతంలో కొన్ని స్కూల్స్ బయట డ్రగ్స్ అమ్ముతున్నారని తెలిసి చాలా బాధేసింది. అప్పుడు నేను తండ్రిని కాదు. ఇప్పుడు నేనూ ఒక తండ్రిని. డ్రగ్స్ నివారణను మన కుటుంబంతో మొదలు పెట్టి స్కూల్, సమాజాన్ని బాగు చేసుకుందాం. ప్రతి ఒక్కరూ ఒక్కో సైనికుడిలా మారదం.. డ్రగ్స్‌ని నిర్మూలిద్దాం' అని హీరో రామ్‌చరణ్ అన్నారు. ఎఫ్‌డీసీ చైర్మన్, నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, 'మలయాళ చిత్ర పరిశ్రమలో మాదిరిగానే ఇక్కడ కూడా ఎవరైన డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయితే ఇండస్ట్రీ నుంచి బహిష్కరించేలా చర్యలు తీసుకోవాలి. అప్పుడే సమాజానికి సందేశం వెళ్తుంది. దీనిపై సినీ పెద్దలతో చర్చిస్తాను' అని తెలిపారు.అనంతరం డ్రగ్స్‌కు వ్యతిరేకంగా తీసిన మూడు షార్ట్‌పిల్మ్‌లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్, కొండా విశ్వేశర్‌రెడ్డి, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ దిల్‌రాజు, ప్రముఖ సినీ నటులు రామ్‌చరణ్‌తేజ, విజయ దేవరకొండ, ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, డీజీపీ జితెందర్, టీజీ న్యాబ్ డీజీ.సందిప్‌శాండిల్య తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్ష మజిలీకి శుభాంశు..

మొదటి పేజీ తరువాయి)..

భాగంగా మిషన్ పైలట్ శుక్లా ఆ తరువాత పోలండ్ ఇంజనీరు స్లావోజ్ , యూరోపియన్ స్పేస్ స్పెషలిస్టు ఉజనన్స్కి వరుసగా లోపలికి చేరారు. తాము ఇక్కడికి చేరుకోవడం ఆనందంగా ఉ ందని , తాము ఇప్పుడు ఎక్కువ కాలం క్వారంటీతో ఉంటామని విట్స్‌మెన్ తెలిపారు. ఆమెకు ఇది ఐదవ అంతరిక్ష యాత్ర. ఈ నలుగురు వ్యోమగాములు హ్యుస్టన్‌లోని నాసా కంట్రోల్ రూం బృందానికి విజయ సంకేతాలు వెలువరించారు. ఈ నౌక డాకింగ్ ప్రక్రియ పూర్తి స్థాయిలో సాయంత్రం విజయవంతం అయిందని నాసా వర్గాలు ప్రకటన వెలువరించాయి. ఇది నాలుగవ ప్రైవేటు వ్యోమగామి ప్రయాణం అని తెలిపారు. ఇప్పుడు అంతరిక్ష కక్షలో పరిభ్రమిస్తున్ననౌకకు ఇప్పటి నౌక అనుసంధానం ఇక భావి పరిశోధనల క్రమానికి కీలక మలుపు అని ప్రకటనలో తెలిపారు. భారతీయ వ్యక్తి ఒక్కరు ఈ విశేష ఘట్టంలో చేరడం భారత్‌కు ప్రత్యేకత తీసుకు వచ్చింది. నాసా అధికారికంగా ఈ డాకింగ్ దృశ్యాల వీడియోలింక్‌ను వెలువరించింది. అంతా సజావుగా సాగింది. అంతరిక్ష నౌకకు ఈ వ్యోమనౌక చేరుకోవడం నిర్థిష్ట రీతిలో జరిగింది.



### భారత్‌లో మరో మారు సంబరాల హోరు

### భారత్ మాతాకీ జై నినాదాలు ..లక్నోలో కళకళ

అంతరిక్ష కేంద్రంలోకి భారతీయుడు, లక్నోవాలా శుభాంశు శుక్లా చేరుకున్న దశలో లక్నో ఇతర ప్రాంతాలలో గురువారంపండగ వాతావరణం నెలకొంది. లక్నోలో జనం ప్రత్యేక ఏర్పాట్ల మధ్య ఈ డాకింగ్ ప్రక్రియను టీవీ ప్రత్యక్ష ప్రసారాల ద్వారా తిలకించారు. పలు ప్రాంతాల్లో శుక్లాకు అభినందనలు వెల్లువెత్తాయి. భారత్ మాతాకీ జై, ఇండియా ఇండియా, హిప్‌హిప్ హుర్రే అనే కేరింతలు మార్మోగాయి. శుక్లా తల్లిదండ్రులు చేతిలో త్రివర్ణపతాకం పట్టుకుని తమ హర్షం వ్యక్తం చేశారు. కుమారుడి అంతరిక్ష విజయాన్ని లైవ్‌లో తిలకించారు. డాకింగ్ పూర్తి అయింది. ఇప్పుడు వారు ఐఎస్ఎస్‌కు చేరారు. ఇప్పుడు మనం చంద్రుడి మీదున్నామని శుభాంశు సోదరి సుచి మిశ్రా స్పందించారు. లక్నోలోని వరల్డ్ యూనిటీ కన్వెన్షన్ సెంటర్‌లో గురువారం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. డాకింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా అంతా చూసేందుకు భారీ స్థాయిలో ఏర్పాట్లు జరిగాయి.

## నేడు మేడిపల్లి, జువ్వాడి భూభారతి రెవెన్యూ సదస్సులు..

### తహసీల్దార్ రేణుక చౌహాన్

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి



భూ సమస్యల పరిష్కారం కొరకు గాంధారి మండలంలోని మేడిపల్లి, జువ్వాడి గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రేణుక చౌహాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దరఖాస్తు చేసుకున్న రైతులు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఉంటుందని ఆమె తెలిపారు. భూ సమస్యలు ఉన్న ఫీల్డ్ లో వెళ్లి పరిష్కారం చేస్తామని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## వాసవి హై స్కూల్ విద్యార్థికి వ్యాసరచన పోటీలో జిల్లా స్థాయి అవార్డు ప్రధానం





టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలు అనే అంశం పైన గురువారం నాడు కామారెడ్డి జిల్లా కేంద్రం నిర్వహించిన వ్యాసరచన పోటీలో బాన్సువాడ డివిజన్ కేంద్రంలోని వాసవి హై స్కూల్ కు చెందిన పదవ తరగతి విద్యార్థి నిఖిల్ గౌడ్ జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడంతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ చేతుల మీదుగా మొదటి బహుమతి అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వాసవి హై స్కూల్ పాఠశాల యాజమాన్య బృందం ప్రతినిధులు మోటమర్రి నాగరాజు తో పాటు ఉపాధ్యాయ బృందం, సహచర విద్యార్థిని ,విద్యార్థులు, హర్షం వ్యక్తం చేస్తూ, అభినందనలు, శుభాకాంక్షలు, తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ఉద్యోగులు, పెన్షనర్లకు తీపికబురు

మొదటి పేజీ తరువాయి)..

ప్రభుత్వ నిర్ణయంతో 26,519 మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట కలిగింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు గత 27 నెలలుగా మెడికల్ రీయంబర్స్‌మెంట్ బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారు. ఎంప్లాయిస్ వెల్ఫేర్ క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ గా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వెళుతున్నారు.



### ఉద్యోగులు, ప్రభుత్వం ఒక ఆదర్శ కుటుంబం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రభుత్వం ఒక ఆదర్శ కుటుంబంగా భావించి వారి సమస్యలను పరిష్కరిస్తున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు డీఏలను పెంచుతూ ఈనెల 13న ప్రభుత్వం జీవో విడుదల చేసింది. డిఎ పెంపుతో రాష్ట్రం లోని 3.50 లక్షల మంది రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, మూడు లక్షల మంది పెన్షనర్లకు ఆర్థిక ప్రయోజనం చేకూరింది. ఒక డీఏకు ప్రతినెలా ప్రభుత్వ ఖజానాపై 2,400 కోట్ల ఆర్థిక భారం పడుతుంది. ఆర్థిక భారం అయినప్పటికీ ఉద్యోగుల సంక్షేమమే ప్రధాన ధ్యేయం భావించే ప్రజా ప్రభుత్వం డిఏ పెంపు ఉ త్తర్వులను విడుదల చేసింది. వీటితోపాటు మహిళా శిశు సంక్షేమ శాఖలో, ప్రణాళికా శాఖలో క్యాడర్ స్ట్రెంత్ పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల సమస్యల పరిష్కారానికి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటు ప్రక్రియ తుది దశకు చేరుకుంది. జనాభాను అనుసరించి గ్రామపంచాయతీలను నాలుగు గ్రేడ్ లుగా విభజిస్తున్నారు. వీటితో పాటు ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన హెల్త్ ఇన్సూరెన్స్ పథకం పూర్తిస్థాయిలో సిద్ధమవుతుంది. వివిధ శాఖల్లో ప్రమోషన్లకు సంబంధించిన డిపిసి కమిటీలు వేగం పెంచాయి. రోజుల వ్యవధిలోనే రాష్ట్రంలోని 7.50 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలు పరిష్కారం కావడంపై ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999